నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 27, జులై 2024




# సమస్యలతో స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి

**పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా టిఎస్ఎస్పి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.

2లో...

# చదువుకు దూరమైనా విద్యార్థులు




- తాళం వేసిన తోకబంధాల పాఠశాల
- ప్రభుత్వ పాఠశాలలపై తల్లి దండ్రులు మొగ్గు చూపాలి - ఎంఈఓ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా దృష్టి సారించిందని,ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని 2024-25 నూతన విద్యా సంవత్సరంలో మూతబడిన బడులను తెరిపించేందుకు క్షేత్ర స్థాయిలో జాబితా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది.మూతపడిన పాఠశాలలు ప్రారంభంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రతీ పంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని, కొత్త పంచాయతీల్లో కూడా ఉండేలా ప్రభుత్వం దృష్టి సారించిందని అధికారులు చెప్పారు.కానీ మూత పడిన పాఠశాలను తిరిగి ప్రారంభించలేదు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష్మీదేవిపల్లి మండలం తోక బంధాల గ్రామంలో ని విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక చదువుకు దూరమయ్యారు.

2లో...

# ఉమ్మడి జిల్లా రైతాంగానికి జీవితాంతం రుణపడి ఉంటా

**రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**కొత్వాలకు పాల్వంచ సొసైటీ పాలకవర్గం ఘనంగా సన్మానం**



పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్) ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల రైతులకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, పాల్వంచ సొసైటీ సభ్యులకు తన జీవితాంతం రుణపడి వుంటానని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

2వ పేజీలో...

# సైనికుల త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**






ఖమ్మం, (సూర్య బ్యూరో): సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటీష్ వాళ్లతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు.

2లో...



# చదువుకు దూరమైన విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి

మా పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు సంవత్సరాలుగా పాఠశాల మూతబడి ఉండటంతో పై చదువులకు దూరం వెళ్లలేక ఉన్న గ్రామంలోనే అంగన్వాడీ కేంద్రంలో వచ్చి చదివిన చదువు నే చదువుకుంటున్నారన్నారు.పాఠశాలకు 317 జీవో లో వచ్చిన ఉపాధ్యాయుడు మాత్రం పాఠశాలలో విద్యార్థులు లేక డిప్టేషన్ పై పక్క స్కూళ్లలో వెళ్తున్నారని సమాచారం.తోకబంధాల గ్రామం మొత్తంలో సుమారు ఏడుగురు విద్యార్థిని విద్యార్థులు ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.

**అధికారులు చొరవ తీసుకోవాలి -**

**గొప్పా లక్ష్మీనారాయణ ,విద్యా కమిటీ చైర్మెన్**



తోక బంధాల పాఠశాల నుండి మణుగూరులో ఉన్న పాఠశాలకు పంపిద్దాం అంటే రెండు కిలోమీటర్ల మేర దూరం ఉండటంతో పాఠశాలకు పంపించలేక,చదువుకు దూరమై ఇంట్లోనే ఉంటున్నట్లు పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ గొప్పా లక్ష్మీనారాయణ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని మూతపడ్డ పాఠశాలకు ఉపాధ్యాయులను పంపించి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రీవెన్స్ డే లో దరఖాస్తు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పాఠశాలకు ఉపాధ్యాయుని పంపించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వేడుకుంటున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుటకు తల్లి దండ్రులు మొగ్గు చూపాలి - ఎంఈఓ బానోత్ జంకిలాల్**

.విద్యార్థులు లేక కొంతమందిని డిప్యుటేషన్లపై ఇతర పాఠశాలలకు పంపించారు. మండలంలో మూత పడిన మూడు పాఠశాలలు గిరిజన ప్రాంతాల్లో ఉండడం బాధాకరం. వారికి బడి బాట కార్యక్రమంలో అవగాహన కల్పించాము. అయినా వారిలో మార్పు రాలేదు. ప్రయివేట్, కార్పొరేట్ కన్నా దీటుగా ప్రభుత్వపాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుటకు తల్లి దండ్రులు కూడా మొగ్గు చూపాలి.విద్యార్థులు లేక గతంలో మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు విద్యార్థుల కోసం పర్యవేక్షిస్తున్నాము.విద్యార్థులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ,మూతపడ్డ పాఠశాలను వెంటనే ప్రారంభిస్తామని అన్నారు.

# సమస్యలతో స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మావోయిస్టుల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పి సతీష్ కుమార్, ఎస్సై ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







మొదటి పేజీ తరువాయి

మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దుల్లో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు సుబేదార్ మేజర్ మహబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఏ. సురేష్ బాబు, వింగ్ కమాండర్ సురేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా రైతాంగానికి జీవితాంతం రుణపడి ఉంటా

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ గా నియామకం అనంతరం శుక్రవారం పాల్వంచలోని సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ పాలకవర్గం సభ్యులు, డిసిసిబి బ్యాంకు సిబ్బంది కొత్వాలను ఘనంగా సన్మానించారు. సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కొత్వాల ను శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తాను పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని, సొసైటీకి మూడు సార్లు అధ్యక్షునిగా ఎన్నికయ్యానని అన్నారు. ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ గా, ఇప్పుడు డిసిఎంఎస్ చైర్మన్ గా, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ గా కొనసాగుతున్నాని తెలిపారు. పాల్వంచ సొసైటీ ని తెలంగాణ రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ గా అవార్డు పొందామని కొత్వాల అన్నారు. తాను జిల్లా ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా కూడా ఎంపిక అయ్యానన్నారు. పదవులు తనకు రావడానికి ఉమ్మడి జిల్లాలోని రైతులు సంపూర్ణ మద్దతు వలనే సాధ్యం అయ్యిందన్నారు. తాను రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ గా నియమితులు కావడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఏ స్వప్న, సూపర్ వైజర్ వి సురేష్, మండల వ్యవసాయ శాఖా అధికారి పి శంభో శంకర్, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్ మోహన్ రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, బర్ల వెంకటరమణ, సిఈఓ జి లక్ష్మి నారాయణ, సిబ్బంది సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించిన ఎంపీఓ

**గేట్ వాల్వ్ లో పారిశుద్ధ్య పనులు**






**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్త గుంపు గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ గేట్ వాల్వ్ లీక్ అవుతుండటంతో శుక్రవారం సూర్య దినపత్రికలో కలెక్టర్ గారు.. ఈ నీరు సురక్షితమేనా?? అనే కథనానికి స్పందించిన పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు గేట్ వాల్వ్ లో గల చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచి వాటర్ లీక్ అవ్వకుండా తగు చర్యలు చేపట్టారు. తక్షణమే స్పందించిన ఎంపీఓని పలువురు అభినందించారు. అనంతరం జానంపేట పరిధిలోగల వాటర్ ట్యాంకును పరిశీలించగా ట్యాంక్ పైకి ఎక్కటానికి తగిన మెట్లు సక్రమంగా లేకుండా ఉన్నాయి అని గ్రామస్తులు చెప్పగా వాటికి త్వరలోనే సరైన మెట్లు ఏర్పాటు చేపిస్తామనిహామీ ఇచ్చారు. కొందరు వర్షం వచ్చినప్పుడు నీళ్లు పోవడానికి వీల్లేకుండా ఉన్నాయని చెప్పగా వాటికి కూడా నీరు పోయే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నాగిని, ఖాజా హుస్సేన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్).** మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుంపెన సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గుంపెన సొసైటీ ఆవరణంలో అధ్యక్షులు సొసైటీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యం కాకుండా అరికట్ట వచ్చని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పరిరక్షణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ముఖ్య కార్యదర్శి సున్నం వెంకటేశ్వర్లు, రైతులు, బోయినపల్లి గోపీనాథ్, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సాదాసీదాగా చివరి సర్వసభ్య సమావేశం



కరకగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - కరకగూడెం మండల కేంద్రం లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంచార్జ్ ఎంపీడీవో దేవర కుమార్ అధ్యక్షతన చివరి సర్వసభ సమావేశం నిర్వహించారు. చివరి సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. గత సమావేశంలో తెలిపిన సమస్యలు ఇంతవరకు పరిష్కారమయ్యాయని ఎంపీపీ రేగ కాలిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులను వారి శాఖల పరంగా జరిగినటువంటి అభివృద్ధిని వివరించడం జరిగింది. గ్రామాలలో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని తాసిల్దార్ నాగప్రసాద్ ప్రశ్నించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యల పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహసిల్దార్ నాగప్రసాద్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే విద్యుత్ శాఖ ఏఈ కలగజేసుకొని సిబ్బంది కొరత వల్ల అప్పుడప్పుడు జరుగుతుంది అని వివరణ ఇచ్చారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల సర్వీస్ డాక్టర్స్ ఇద్దరు ఉండలని కానీ ఒక్కరే ఉన్నారని, సిబ్బంది కూడా చాలా తక్కువ మంది ఉన్నారని , అయినా కూడా ఫీవర్ సర్వే, ఫ్రైడే -డ్రై డే వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని డాక్టర్ కారం మధు ఈ సందర్భంగా తెలిపారు. చివరి సర్వసభ్య సమావేశం కావడం వల్ల ఎంపీపీ రేగా కాలిక, వైస్ ఎంపీపీ ఎలిపెద్ది శైలజ, జెడ్పిటిసి కొమరం కాంతారావు లను తాసిల్దార్ నాగప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీవో దేవ వరకుమార్ లు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గత ఏడు సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రాజు బదిలీ అయినందువలన ఎంపీపీ రేగ కాలిక, ఇంచార్జ్ ఎంపీడీవో , తహసిల్దార్ నాగప్రసాద్ ప్రవీణ్ ఇన్స్పెక్టర్ రాజులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాలిక, వైస్ ఎంపీపీ ఎలిపెద్ది శైలజ, జడ్పిటిసి కొమరం కాంతారావు, తాసిల్దార్ నాగ ప్రసాద్, ఇన్చార్జి ఎంపీడీవో దేవర కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపించటంతో రోగాల బారిన పడుతున్న కార్మికులు

**పట్టింపు లేని యాజమాన్యం , కార్మిక సంఘాలు.**



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** పీవీ కాలనీ క్వార్టర్స్ ఏరియా కార్మిక వాడల్లో డెంగీ కేసులు నమోదు అవుతున్నాయని అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మిక వాడల్లో లార్వా అభివృద్ధి చెంది కార్మిక వారి కుటుంబ సభ్యులు రోగాల బారిన పడుతున్నారని ఏరియా టిబిజికె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి ఆరోపించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నాగెల్లి మాట్లాడుతూ ఏరియాలో నెలల తరబడి డి టైప్ క్వార్టర్ కౌన్సెలింగ్‌లు నిర్వహించక పోవడం వల్ల ఖాళీగా ఉన్న క్వార్టర్ లలో నీరు నిల్వ చేరి ఉంటుందని దాని వల్ల విపరీతమైన దోమలు వృద్ధి చెంది పక్కన ఉండే క్వార్టర్ కార్మికులు విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. చర్యలు చేపట్టవలసిన యాజమాన్యం పట్టింపు లేనట్టుగా వ్యవహరించడం వల్లె కార్మికులు హాస్పిటల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆర్థికంగా, అరోగ్య కరంగా నష్ట పోతున్నారని తెలియ చేశారు. నిబంధనల ప్రకారం క్వార్టర్ కౌన్సిలింగ్ లు నిర్వహించాక పోవడం వల్ల నెలలకు నెలలు ఖాళీగా క్వార్టర్ లు ఉంచడం ఆ క్వార్టర్‌ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలకు, దోమలకు నిలయంగా మారాయని క్వార్టర్‌లోకి విష సర్పాలు, తేళ్ళు వచ్చి చేరుతూ కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నివాసం ఉండే పరిస్థితి దాపురించుందని అధికారులకు, గెలిచిన కార్మిక సంఘాలకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోక పోవడం దుర్మార్గమైన విధానమని ఆయన తెలిపారు. క్వార్టర్‌లలో నివాసం ఉండే కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇకనైనా యాజమాన్యం నిద్రావస్థను వీడి ఏరియాలో త్వరితగతిన క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించి కార్మికులు వారి కుటుంబ సభ్యులు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటి సభ్యులు బంగారి పవన్ కుమార్,మస్తాన్, మునిగేల. నాగేశ్వర రావు, ఇజ్రాయిల్, రమేష్, మురళీకృష్ణ నాయకులు రాజ్ కుమార్, పద్దం శ్రీనివాస్, గుగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి



**ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి**

**డిఆర్‌డిఓ ఏసిఎల్‌బి విద్యా చందన**

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని, ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ త్వరగా పూర్తిచేయాలని డిఆర్‌డిఓ ఏసిఎల్‌బి విద్యా చందన తెలిపారు. శుక్రవారం చుంచుపల్లి మండలంలోని 3 ఇంక్లైన్ నర్సరీని సందర్శించి ఖాళీగా ఉన్న బ్యాగులల్లో మునగ విత్తనాలు వేసి మొక్కలు పెంచాలని, అలాగే గ్రామపంచాయతీలలో ఖాళీ జాగలల్లో విరివిగా మునగ చింత చెట్లు పెంచాలని సూచించారు. అంబేద్కర్ నగర్ జిపి లో పర్యటిస్తూ చెరువు గట్టు (బండు) వర్కులు పరిశీలించారు. అనంతరం పెనగడప నర్సరీ సందర్శించి ప్రక్కనే ఒక రైతు ఐదెకరాల్లో జామాయిల్ మొక్కలు వేయడాన్ని పరిశీలించి మొక్కలు నాటారు. ఉత్సాహవంతులైన రైతులు మునగా మొక్కలు నాటి విరివిగా మునగ చెట్లు వేస్తే భవిష్యత్తులో మంచి లాభసాటిగా ఉంటుందని తెలియజేసారు. ఈ సందర్భంగా వారు ఈ మండలంలో ఉత్సాహవంతులైన రైతులు ఉంటే వారు డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు అరఏరానికి 900 మొక్కలు నాటితే వారికి రూ 3 లక్షల ప్రోత్సాహం ఉంటుందని రెండు సంవత్సరాలు మెయింటెనెన్స్ కింద మొక్కకి రూ 2.50 పైసలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తేనెటీగల పెంపకం పుట్టగొడుగుల పెంపకం పై రైతులు ముందుకు వస్తే వారికి



రుణాలు ఇప్పిస్తామని తెలియజేసారు. వీరి వెంట ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్, ఎంపీ ఓ గుంటి సత్యనారాయణ, ఏపీవో ఈజీఎస్ ఎం రఘుపతి, ఈసీ పి నాగరాజు, టిఏలు యశ్వంత్, అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు విజయలక్ష్మి, హనుమంతు, అరుణ గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర



**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రతీఏటా కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టంలోని బూదిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలో శుక్రవారం మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా జరిగిన అమ్మవారి రథోత్సవంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సాబీర్ పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు గొనె సురేష్, పాలనాటి ప్రశాంత్ తడితరులు పాల్గొన్నారు.

# సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ





**దమ్మపేట సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని గణేష్‌పాడు, గుండె పట్వారిగూడెం,సీతారాంపురం, గ్రామాలలో ఉన్న పాఠశాలలలో చదువుతున్న సుమారు 35 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సత్తుపల్లి సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యురాలు డాక్టర్ సుధా కొనకళ్ళ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, కంపాక్సులు, శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెర్బల్ వైద్యురాలు సుధా కొనకళ్ళ మాట్లాడుతూ చదువులలో ప్రతిభను కనబరిచి విద్యలో విజయాలను సాధించుకుంటూ భవిష్యత్తులకు బంగారు బాటలు వేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ క్రమంలోనే పేద కుటుంబంలో నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు రాబోవు తరాలకు దిక్సూచిగా ఉండాలని, విద్యా కుసుమాలుగా వర్ధిల్లాలని ఈ దిశలోనే జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. బడి ఈడు పిల్లలను బడికి పంపించి విద్య బుద్ధులు నేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. నోటు పుస్తకాలు కంపాక్సులు వితరణ చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, హెర్బల్ వైద్యురాలు సుధా కొనకళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం





గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో తెలంగాణ ఆర్టీసీ కార్గో (లాజిస్టిక్స్) సేవలను ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.హనుమ, మణుగూరు ఆర్టీసీ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్‌రావు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ కార్గో(లాజిస్టిక్) సేవలతో మనకు కావలసిన వస్తువులు అతితక్కువ చార్జీతో, అతివేగంగా గమ్యస్థానానికి చేరవేయబడతాయన్నారు.ఈ సర్వీసును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. కార్గో, పార్సిల్, కొరియర్ సర్వీసులను పూర్తిగా ఆన్లైన్ చేశామని, దీంతో బుకింగ్ వివరాలు, పేమెంట్ డీటైల్స్ ఆన్‌లైన్‌లోనే చూసుకోవచ్చునన్నారు. ఆర్డర్ బుక్ చేసేటప్పుడు, ఆర్డర్ రీచ్ అవ్వగానే వెహికల్ నంబర్ సహా ఇతర వివరాలతో కూడిన మెసేజ్ మొబైల్కు వస్తుందని అంతేకాకుండా ఆర్డర్ ట్రాకింగ్ చూపిస్తుందని సదరు వస్తువు ఎక్కడి దాకా వచ్చింది, ఎప్పుడు వస్తుంది,ఎందుకు డిలే అయ్యింది అనే తదితర వివరాలు ట్రాకింగ్ ద్వారా తెలుసుకోవచ్చు అని తెలిపారు.గుండాల సెంటర్ కౌంటర్ లో ఏజెంట్ కొంతం నాగార్జున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏజెంట్ ఫోన్ నెంబర్ 9502142298 ఫోన్ చేసి సంప్రదించాలని, ఈ సర్వీస్ సమయం ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు మానాల నారాయణమూర్తి, మానాల ప్రభాకర్, గౌరీశెట్టి సత్యనారాయణ, గౌరీశెట్టి ప్రభాకర్, గ్రామీణ వైద్యులు కొంతం రాములు, తిరుక్కోళ్లూరి రాము, మండలోజు సత్యం, గొల్లపల్లి రమేష్, గ్రామస్తులు వీరన్న నాగమల్లయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరుగుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..



ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ చెక్కుల పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు 14 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, వివిధ రకాల సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేయడంతో లబ్ధిదారులు సంతోషంతో మునిగిపోయారు. పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బుల్లెట్ బండి ఎక్కి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్నారు. సామాన్య ప్రజలకు ఎమ్మెల్యే ఇంత సులభంగా అందుబాటులో ఉండటంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, వేముల రమణ, నరేష్, దుబ్బాకుల రాము, ఇనపనూరి జమలయ్య, నేరెళ్ల లాలయ్య, యాదాల వెంకన్న, కల్లోలి నరసింహ, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత పులిగండ్ల మాధవరావుకు పుట్టినరోజు వేడుకలు





తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం వందమంది రక్తదానం

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నేత, ఇల్లందు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు ఎస్కే చోటు ఆధ్వర్యంలో అయితే కాంప్లెక్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, మిత్రులు ఏర్పాటు చేసిన భారీ కేకును పులిగండ్ల కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు అభిమానులు చోటు యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగండ్ల మాధవరావు మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడమే కాకుండా ఎంతో కొంత సమాజ సేవ చేసే భాగంలో తల సేమియా వ్యాధిగ్రస్తుల కు అండగా ఉండేందుకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం 100 మందికి పైగా రక్తదానం ఇచ్చేందుకు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. పేదవారు తల సేమియా వ్యాధిగ్రస్తులు రక్త మార్పిడి చేసుకుంటేనే బ్రతికే అవకాశం ఉన్నందున పేదవారు రక్తాన్ని కొనలేని పరిస్థితిలో రక్తం కోసం ఎంతో ఇబ్బంది పడుతున్న దశలో తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఇలాంటి యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువత ముందుండి గ్రామాలలో పట్టణాలలో మండలాల్లో కలిసికట్టుగా ఐక్యమత్యంగా మరెన్నో చేయాలని వారికి భగవంతుడు అన్ని వేళల సహకరించాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు ఎస్కే చోటు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, లోడ్ కృష్ణ, నూకల మురళీకృష్ణ యాదవ్ చెన్నూరు కృష్ణ ఎల్ కృష్ణ ఎండి యాకూబ్ దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, పులిగండ్ల గంగాధర్, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, వడ్లకొండ శ్రీను, బాల ప్రసాద్, ములుగునూరి రమేష్ గౌడ్, పాలడుగు రాజశేఖర్,ఐలయ్య, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్, యూత్ కమిటీ సభ్యులు సమంతా, నిరంజన్,సిహెచ్ రఘు,సందీప్,సాదిక్ పాషా, సంకోరి సాంబమూర్తి,గురు బ్రహ్మ,నేలమరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర నేత కూకట్ల శంకర్‌కు సిపిఎం నివాళులు



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు డివిజన్ సిపిఎం సీనియర్ నాయకులే కాకుండా సిఐటియు రాష్ట్ర నాయకులుగా ఎదిగిన కుకట్ల శంకర్ శుక్రవారం అనారోగ్య రీత్యా హైదరాబాదులోని బసవతారకం ఆసుపత్రిలో మృతి చెందారు. ఇల్లందుకు చెందిన కూకట్ల శంకర్ ఇల్లందు సిపిఎం ఉద్యమంలో ముఖ్య నాయకుడుగా ఉన్న ఆయనకు ఒక భార్య ఒక కుమారుడు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు సయ్యద్ అబ్దుల్ నబి, తాళ్లూరు కృష్ణ, మండల పార్టీ శ్రేణులు కూకట్ల శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా మండల పార్టీ నాయకులు వారి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. హైదరాబాదులోని ఆయన భౌతిక కాయాన్ని తరలించి శనివారం ఉదయం ఇల్లందులోని ఆయన నివాసం నుండి అంత్యక్రియలు ప్రారంభం కానున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్యం మోహన్ రావు ఆలేటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు చిరునామా చంద్ర రామయ్య



సిపిఐ పార్టీకి చేసిన సేవలను కొనియాడిన నాయకులు





మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన భాగం హేమంతరావు

**జూలూరుపాడు, సూర్య( మేజర్ న్యూస్ )–** సిపిఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో స్వర్గీయ సిపిఐ నాయకులు చంద్ర రామయ్య 17వ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు లో మెగా హెల్త్ క్యాంప్ ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రారంభించారు. కొత్తూరు గ్రామంలోని చంద్ర రామయ్య స్మారక స్థూపం వద్ద 17 వ వర్ధంతి సభ నిర్వహించారు.అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ చంద్ర రామయ్య సిపిఐ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. ప్రజా,రైతాంగ సమస్యలపై రైతు సంఘం నాయకుడిగా మండలంలో అనేక సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించారన్నారు. చంద్ర రామయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కార్యదర్శులు షేక్ సాబీర్ పాషా, పోటు ప్రసాద్ లు మాట్లాడుతూ చంద్ర రామయ్య తన జీవితాంతం కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేశారని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మండలంలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపించారని, రామయ్య వర్ధంతి రోజు ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించిన జూలూరుపాడు సిపిఐ మండల సమితిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర కుమార్, సలిగంటి శ్రీను, చంద్రగిరి శ్రీనివాస్, తోట రామాంజనేయులు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, కుమారి హనుమంతరావు, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఐ నాయకులు యల్లంకి మధు, యాస రోశయ్య, సామేలు, తూము కోటయ్య, కొండా వీరయ్య,షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పట్ల మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**
.రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలు చేయడం సంతోషదాయకమని, రైతు రుణమాఫీ చేసినందుకు గాను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారికి కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని తెలంగాణ సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, పెండ్ర అంజయ్య, చాట్ల పరుశురామ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. రైతు రుణమాఫీ అమలు చేసి రైతుల పక్ష ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సాటి చెప్పారని అన్నారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశ పెట్టి, ప్రజల చేత ప్రశంసలు అందుకుంటున్నారని అన్నారు.

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం

**-ఆగస్టు 9న ప్రపంచ గిరిజన దినోత్సవం ప్రభుత్వాలే జరపాలి**
**-గిరిజన పోరాటాలను బలపర్చండి**
**-తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యా యం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో అత్యధికంగా వెనకబడ్డ గిరిజన సంక్షేమం అభివృద్ధి, విద్యా ,వైద్యం ఉపాధి కల్పించాలనే లక్ష్యం ప్రభుత్వాలు కోల్పోయిందని శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సంఘం జిల్లా కార్యాలయంలో భూక్యా కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి గిరిజనులకు అత్యధిక నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 9 అంతర్జాతీయ గిరిజన దినోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘ నిర్వహించే గిరిజన ఉద్యమాలను ప్రజా ప్రజలందరూ బలపర్చాలని విజ్ఞప్తి చేశారు.ఆగస్టు 9న గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం లో భారీ ప్రదర్శన గిరిజన సాంస్కృతి సంప్రదాయాలతో సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 9న జరుగు గిరిజన దినోత్సవం కార్యక్రమానికి ఉద్యోగస్తులు ప్రజాప్రతి నిధులు మహిళలు విద్యార్థులు యువకులు అందరూ పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస నాయక్, భూక్యా కృష్ణ నాయక్, ముడ్ గన్యా నాయక్, బానోత్ బాలాజీ బన్సీలాల్, తజావత్ కృష్ణ కాంత్, హరిచంద్ నాగేశ్వరావు, నందియా, విజయ, రామారావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ వినియోగం పట్ల అప్రమత్తత అవసరం

**-స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
పిల్లలు సెల్ ఫోన్ వినియోగించేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యంత అవసరం అని స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ పేర్కొన్నారు.స్కోప్ ఆర్ డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డివిజన్ లోని వేణుగోపాల్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు సెల్ఫోన్ వినియోగించడం తప్పనిసరి అయిందని కానీ పర్యవేక్షణ లోపం వల్ల పిల్లలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని కావున తల్లిదండ్రులు పిల్లలకి సెల్ఫోన్ ఇచ్చినప్పుడు ఉపయోగించేటప్పుడు పర్యవేక్షించి అవసరమైనంత మేరకు మాత్రమే వినియోగించేలా చూడాలని కోరారు.ఆ విధంగా పిల్లలను కౌన్సిలింగ్ చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని చక్కగా వినియోగించినట్లయితే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారం అవుతారని హితవు పలికారు.నిత్యం పిల్లలు అనేక రకాల వేధింపులకు గురవుతున్నారని ఆన్లైన్ ద్వారా సోషల్ మీడియా ప్రసారం మాధ్యమాల ద్వారా వారు అనేక రకాల మానసిక శారీరిక రుగ్మతల గురవుతున్నారని చూస్తున్నాం కావున చిన్న వయసు నుంచే పిల్లలను సరైన క్రమంలో పెంచి ప్రయోజకులను చేసి సమాజానికి మంచి వ్యక్తిని తల్లిదండ్రులు బహుమతిగా ఇవ్వాలని కోరారు.-55 డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ మాట్లాడుతూ పిల్లలు ఆన్లైన్లో వేధింపులకు గురవకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు సంరక్షకులకు కూడా ఉంది అని తెలిపారు. అదేవిధంగా బాలబాలికలకు ఇన్ స్టాగ్రామ్ ఫేస్బుక్ వాట్సప్ ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాలలో ఎవరితో మాట్లాడుతున్నారు ఎవరితో చాట్ చేస్తున్నారు అనే విషయాల్ని తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఆన్లైన్ ద్వారా కూడా బాలల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిందని పిల్లలకు సాధ్యమైనంతవరకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని హితవు పలికారు. సమస్యలు ఏదైనా ఉత్పన్నమయితే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా 1930 లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు.బాలల సంక్షేమ కమిటీ సభ్యులు డి లింగయ్య మాట్లాడుతూ శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలల సంక్షేమ కమిటీ ద్వారా నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ వారికి వచ్చే రకరకాల సమస్యలను వేధింపులను ఇబ్బందులను తక్షణం పరిగణలోకి తీసుకొని రక్షించడానికి నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం ద్వారా లభించే వివిధ పథకాలను బాలల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ కోఆర్డినేటర్ కే సుజాత , అరుణ , బాలల సంక్షేమ కమిటీ సభ్యులు డి లింగయ్య పాఠశాల మోతారపు సుధాకర్ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా ఇల్లు కట్టిస్తానని పేద ప్రజలకు టోకరా...!

**-పేదల ప్రజలను మోసగిస్తున్న నకిలీ ఎంపీడీవో అరెస్ట్**
**- పేద ప్రజలే టార్గెట్ పలు ప్రాంతాల్లో మోసాలు**
**-అరెస్టు చేసిన విఎం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఇళ్ళు లేని పేదలకు ఉచితంగా ఇల్లు నిర్మించి ఇస్తామంటూ పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ ఎంపిడిఓ ని విఎం బంజర పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. విఎం బంజరు యస్ఐ కే. వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని యన్టీ ఆర్ జిల్లా ఈర్లపాడుకు చెందిన అద్దంకి జనార్దన్ రావు అనే వ్యక్తి చదువు లేక పోయిన ఈజీగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో పేద ప్రజలను అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఇల్లు కట్టిస్తామని నమ్మ పలికాడు. పెనుబల్లి మండలం పాత కుప్పనగుంట్ల గ్రామానికి చెందిన నార పోగు శ్రీనివాసరావు, బొల్లి పోగు రవికుమార్, కంటిపూడి ఏసుబాబు, నారా పోగు నాగరాజు నుంచి రూ.16 వేలు వసూలు చేశాడు. 1992 నుండి పేద ప్రజల టార్గెట్ గా యన్ జి ఓ నుండి ఉచితంగా ఇళ్ళు నిర్మించి ఇస్తామని మోసం చేస్తూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడని విచారణలో తేలిందని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ క్రమంలోనే ఈ నెల 8 న పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామం లో 30 కుటుంబాలకు ఇళ్ళు నిర్మించి ఇస్తానని తాను మచిలీపట్నం లో ఎంపిడిఓ గా చేసానని గ్రామస్తులకు నమ్మ పలికాడు. స్థానిక ఎంయల్ఏ చేత శంకుస్థాపన కార్యక్రమం కూడా చేయించాడు. ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విచారణ చేయాలనీ పోలీసులని అదేశించారు. విఎం బంజర్ పోలీసుల విచారణలో ఇతని పై ఆంధ్ర ప్రదేశ్‌లోని ఈర్లపాడులో ఇబ్రహీంపట్నం, తిరువూరు, నందిగామ, ఖమ్మం రూరల్ లో పోలీస్ స్టేషన్ లు, ఇతర పోలీస్ స్టేషన్లో మొత్తం 7 కేసులు నమోదు అయినట్లు విచారణలో తెలిసిందని తెలిపారు. అతని కోసం గాలించి బంజరు యస్ఐ వెంకటేష్ తన సిబ్బంది తో వెళ్లి కుప్పెనగుంట్ల గ్రామంలో అద్దంకి జనార్ధన్ రావు ని అరెస్ట్ చేశామని తెలిపారు. గతంలో విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, సర్టిఫికెట్ లు ఇప్పిస్తానని తనకు పెద్దలతో మంచి సంబంధంధాలు ఉన్నాయని పిసి రావు అనే ట్రస్ట్ ద్వారా డబ్బులు వస్తాయని అమాయక ప్రజలను 1992 నుండి మోసం చేస్తూ వసూళ్లు పాల్పడుతున్నాడని పోలీసులు తెలిపారు. ఇతని వద్ద నుండి రూ.16 వేలు నగదు స్వాదినం చేసుకుని చీటింగ్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపనున్నట్లు తెలిపారు. ఈ విచారణలో హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాసరావు, కానిస్టేబుల్ సురేష్, వెంకటేశ్వరావు లు పాల్గొన్నారు. మాయ మాటలు చెప్పి మోసం చేసే నకిలీ గాళ్ళతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని అలాంటివారు ప్రజలకు ఎదురైతే పోలీసులకు సమాచారం అందించాలని వియ్యం బంజర ఎస్సై కే. వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేటు రక్తపరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 26 :**
శుక్రవారం నాడు, కల్లూరు లోని ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలను జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి( కల్లూరు )డాక్టర్ సీతారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు తప్పుడు నివేదికలు ఇచ్చి వారిని భయ భ్రాంతులకు గురి చేయవద్దని, డెంగీ అనుమానిత కేసులు ఉన్న యెడల ప్రభుత్వ దావఖానాకు పంపించాలని, ప్రభుత్వం నిర్ణయి ంచిన ధరలను మాత్రమే ప్రజల వద్ద వసూలు చేయాలని, అన్ని రక్త పరీక్షా కేంద్రాలు వైద్య ఆరోగ్యశాఖ అనుమతితో మాత్రమే నిర్వహి ంచాలని,అర్హత కలిగిన టెక్నిషియన్ మాత్రమే పరీక్షలు చేయాలనీ, గడువు దాటిన రక్తపరీక్ష కేంద్రాలు క్రమం తప్పకుండా రెన్యువల్ చేయించుకోవాలని, ఇట్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని వారిని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న రక్త పరీక్ష కేంద్రాలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది.న్యూ ప్రతాప్ ల్యాబ్ నందు బయో కెమిస్ట్ లేకుండానే అనలైజర్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి,షో కాజ్ నోటీస్ ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారి డాక్టర్. నవ్యకాంత్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేవతి,సూపర్వైజర్ రామారావు, చార్లెస్ పాల్గొన్నారు.

# ఆకలి కేకలతో హాస్టల్ పిల్లలు

**- నాసిరకం వంటకాలతో దిగ్భ్రాంతి**

**-ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే సహించేది లేదు.**

**- ముస్లిం మైనార్టీ గురుకుల హాస్టల్ తనిఖీ**

**- కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మట్ట దయానంద్**





**పెనుబల్లి / సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్....**

కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్ల హాస్టల్ చిన్నారులకు ఆకలి కేకలు తన మనసుని బాధిస్తున్నాయని డాక్టర్ మట్టా దయానంద్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో పోస్ట్ ఆఫీస్ రోడ్ తెలంగాణ ముస్లిం రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల లో చిన్నారులను కలుసుకొని విద్యా, ఆరోగ్యం, రోజు వారి హాస్టల్ భోజన విధానం గురించి తెలుసుకొని అనంతరం స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీంచారు. చిన్నారులకు సిద్ధంగా ఉంచిన భోజనం పరిశీంచగా నాణ్యత లేని ఆహార వంటకాలు చూసి ఆయన చెల్లించి పోయారు. హాస్టల్ కాంట్రాక్టర్, వార్డెన్ నిర్లక్ష్య వైఖరి పై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి వందల కోట్లు ఖర్చు పెడుతుంటే కాంట్రాక్టర్ లు హాస్టల్ పిల్లలను ఆకలి కేకలతో బాధపెడుతున్నారని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తే సహించేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు. సత్తుపల్లి నియోజకవర్గ%శీ% లోని అన్ని ప్రభుత్వ హాస్టల్ భోజనం వసతి గురించి సంబంధిత నివేదికను ఆధారాలు తో అందిస్తాము అని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల హాస్టలలో ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారం, విద్యా, ఆరోగ్యం అందించే విషయంలో రాజీలేని కృషి చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు.

# దశ, దిశ లేని బడ్జెట్.. తెలంగాణ బడ్జెట్

**- బిజెపి మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




ఎన్నికలప్పుడు గ్యారెంటీల గారడీ.. ఇప్పుడేమో అంకెల గారడీ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దశ దిశ లేని బడ్జెట్ అని బిజెపి మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ ఏలూరు నాగేశ్వరావు విమర్శించారు. గురువారం మీడియాకు ఇచ్చిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ మొదటి బడ్జెట్ దశ దిశ లేకుండా ఉందని, ఇది రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడిపే బడ్జెట్ అని అభివర్ణించారు. ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాల ప్రస్తావనే లేదని, ఆరుగ్యారంటీలను పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని నిందించారని, భట్టి 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారని.. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చినదానికంటే 17 వేల కోట్లు ఎకువ అని చెప్పారు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించిందని, కోటి మంది మహిళలు నెలకు రూ. 2500 కోసం ఎదురుచూస్తున్నారని, ఎనిమిది నెలల్లో మహిళలకు రూ. 20వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడ్డదని చెప్పారు. ఆసరా పింఛను రూ. 4 వేలు ఇస్తామని బాండు పేపర్ మీద రాశారని, మరి బడ్జెట్లో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, స్కూటీలు ఇస్తామన్నారని వాటి ప్రస్తావన ఏదని నిలదీశారు. కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రస్తావన కూడా లేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి మొండిచేయి చూపారని, చేనేత కార్మికులకు గుండు సున్నా చూపారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ పాల్గొన్నారు,

# సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలి!

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు**




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 687 కోట్లు రూపాయలు నిధులు భూసేకరణ నష్టపరిహారం కు కూడా సరిపోవని రాష్ట్ర బడ్జెట్ సవరించి రెండు వేల కోట్లకు పెంచి సత్వరమే ప్రాజెక్టు పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం కామేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గ కృష్ణ అధ్యక్షతన జరిగిన కామేపల్లి, కారేపల్లి మండలాల రైతు సదస్సులో సుదర్శన్ మాట్లాడుతూ 2005 డిసెంబర్ 31న శంకుస్థాపన చేసిన దుమ్ముగూడెం ప్రాజెక్ట్ ప్రారంభంలోనే రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ గా విడిపోయి నష్టం జరిగిందని రుద్రంకోట పోలవరం ముంపు ప్రాంతంలో ఆంధ్రాకు వెళ్లడంతో 2014లో కేసీఆర్ ప్రభుత్వం రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ విలీనం చేస్తూ సీతారామ ప్రాజెక్టుగా 2016 లో తిరిగి శంకుస్థాపన చేశారని అన్నారు .శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు పేరు అన్యాయం జరిగిందని సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి 4:30 లక్షల ఎకరాల నూతనయకట్టుకు ఇప్పటికే సాగు అవుతున్న2 .5 లక్షల ఎకరాల సాగరాయకట్టుకు స్థిరీకరణ కోసం 2000 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ లో కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అందుకు జిల్లా మంత్రులు ముగ్గురు ప్రయత్నం చేయాలని కోరారు.తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా డిజైన్లు మారుతున్న తప్ప రైతులు జీవితాల్లో మార్పు మాత్రం రావడం లేదని కేంద్ర రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో రైతులు కేంద్రంగా ఉపన్యాసాలు ఉన్నాయి తప్ప నిధులు కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు సీతారామ ప్రాజెక్ట్ పాపకొల్లు గుట్టల దగ్గర త్రవ్వకాలు నిలుపుదలయ్యాయి దీనివలన కామేపల్లి కారేపల్లి రఘునాథపాలెం మండలాలకు సాగునీరు సమీపంలో అందే పరిస్థితి లేదని తక్షణమే ఆగిపోయిన పనులు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు భూనిర్వాసితులకు ఖమ్మం జిల్లాలో తీరని అన్యాయం జరుగుతుందని అందునా సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు 10 లక్షల 50 వేలు ఎకరాకు పరిహారం అందించే అవార్డు ప్రకటించడం చట్ట విరుద్ధమని అన్నారు రైతులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఏన్కూర్ కామేపల్లి భూనిర్వాసితులకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 680 కోట్ల రూపాయలు భూసేకరణకు కూడా సరిపోవని మిగతా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు.సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు కామేపల్లి కారేపల్లి మండలాల్లో సాగుభూములు అన్నిటికి అందించాలని అందుకు అవసరమైన డిజైన్ ఏర్పాటు చేయాలని రైతుల్లో ఉన్న భయాందోళన తొలగించాలని డిమాండ్ చేశారు ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సొసైటీ మాజీ చైర్మన్ చిదంబర రావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరావు కాంగ్రెస్ మండల నాయకులు గోపిరెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అచ్చయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి లతాదేవి, పండితాపురం మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు ఈ సదస్సులో రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం కార్యదర్శి వజ్జా రామారావు కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, కారేపల్లి సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర నిర్వాసిత సంఘం నాయకులు బాలాజీ, వెంకన్న మల్లంపాటి శ్రీనివాసరావు, లక్ష్మయ్య,ముళ్ళ పండగ కొండయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు సొంత వ్యాపకాలు మానుకొని విధులు సక్రమంగా నిర్వహించేలా చూడండి

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ పై మద్దులపల్లి ఎంపీటీసీ గబ్రు నాయక్ ఆగ్రహం**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లో పనిచేసే టీచర్లు సొంత వ్యాపకాలు, యూనియన్ పనులు మాను కొని ఆయా పాఠశాలలో విధులు సక్రమ ంగా నిర్వహించే విధంగా చూడటంతో ఎంఈఓ పూర్తిగా వైఫల్యం చెందారని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు తమ శాఖ ప్రగతి నివేదిక చదువుతుండగా మద్దులపల్లి ఎంపీటీసీ సభ్యులు గబ్రూ నాయక్ మధ్యలో అడ్డుకొని మండలంలో పనిచేసే పలువురు ఉపాధ్యాయులు విధులకు ఎగనామం పెట్టి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పాఠశాల ప్రారంభ సమయానికి రాకుండా డుమ్మా కొడుతూ తమ సొంత వ్యాపకాల్లో బిజీ బిజీ అవుతున్నారని గట్టిగా ఎవరైనా ప్రశ్నిస్తే తమకు యూనియన్ పనులు ఉండటంవల్ల విధులకు రాలేకపోయామని చెప్తున్నారని ఆరోపించారు. దీనిపై ఎంఈఓ సమాధానం ఇస్తుంటే సంతృప్తి చెందని పలువురు ఎంపిటిసి సభ్యులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈసందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో పేద పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని కొందరు టీచర్లు వ్యవహరించే ఇలాంటి తీరు వల్ల వారికి విద్య అందకుండా పోతుందని అన్నారు.విధులకు హాజరు కానీ ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ సమాధానం ఇవ్వడంతో ఎంపీటీసీ సభ్యులు సంతృప్తి చెందారు. మిగతా శాఖల పనితీరు కూడా మార్చుకోవాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులకు సూచించారు. కొసమెరుపు ఏమిటంటే గతంలో ఎన్నడులేని విధంగా కామేపల్లి, కొండాయిగూడెం సహకార సంఘాల అధ్యక్షులను వేదికపైకి ఎంపీడీవో ఆహ్వానించడంతో వారు వేదికపై కూర్చోవడంతో పలువురు ప్రజాప్రతినిధులు ఆశ్చర్యపోయారు.

# రైతుల మేలు కోసం పని చేయండి - డాక్టర్ మట్ట

- ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి
-పార్టీ గెలుపుకి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం
- కాంగ్రెస్ నేత మట్టా దయానంద్.
- వ్యవసాయ మార్కెటింగ్ నూతన కమిటీకి సన్మానం.



**పెనుపల్లి/ సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి పట్టణంలో డాక్టర్ మట్టా దయానంద్ క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇచ్చిన పదవులును దుర్వినియోగం చేయకుండా రైతులకు మేలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మార్కెటింగ్ కమిటీకి పేరు అఖ్యాతులు తెచ్చే విధంగా మచ్చలేకుండా పదవి బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టాపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూర్, కల్లూరు, పెనుబల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

## -పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర

**ఖమ్మం రూరల్ , సూర్య మేజర్ న్యూస్ :-**

మండలంలో రైతులందరికీ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ సీడ్స్ నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందజేయాలని పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నాగేంద్ర పేర్కొన్నారు సోమవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు విక్రయించాలని ఆయన కోరారు అనంతరం ఖమ్మం రూరల్ మండలం పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ముండల అధ్యక్షులుగా పెడెల్లి మహేష్ చౌదరి,జిల్లా ఈసీ మెంబర్ గా కూసు రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా వట్టేకోటి. నరేష్ ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేంద్ర రామడుగు మనోహర్ గారు, బోడెపూడి నాగేశ్వరరావు,గొర్రెపాటి మోహన్ రావు, చౌదరి గారు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు







# నగరంలో పారిశుధ్య సమస్య పరిష్కరించండి

## -కుక్కలు కోతుల బెడద నివారించండి, -సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

## -పారిశుద్ధం రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక నిధులు కేటాయించాలి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం త్రీ టౌన్, ఖమ్మం నగరంలో పారిశుద్ధ్యం సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు కోరారు.సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు ప్రారంభించారు. అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పారిశుద్ధ్యం మొత్తం పెరిగిపోయిందని అదేవిధంగా ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారైందని దీని వలన ప్రజలకు విష జ్వరాలు చికెన్ గున్యా, డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ ,జ్వరం లు బారిన పడుతున్నారని ఆరోపించారు. అలాగే ఖమ్మం నగరంలో కుక్కలు కోతులు బెడద చాలా తీవ్రంగా ఉందని జనాలు రోడ్ల మీదకి రావాలంటే భయపడాల్సిన





పరిస్థితి ఏర్పడిందని తెలిపారు భారీ వర్షాల కారణంగా రోడ్లు గుంతలు గుంతలు గా ఉన్నాయని తెలిపారు తక్షణమే నగర పాలకవర్గం సంధించి ఈ సమస్యలన్నిటికీ త్రీ టౌన్ ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, బండారు యాకయ్య, బండారు వీరబాబు, శీలం వీరబాబు, త్రీ టౌన్ నాయకులు పోతురాజు జార్జి, బజ్జూరి రమణారెడ్డి, సోమవరపు సుధీర్, రంగు హనుమ ంతచారి, మద్ది సత్యం ,వేల్పుల నాగేశ్వరరావు, కొట్టే అలివేలు, శంకర్ ,పిరయ్య, వెంకటేశ్వరరావు, దాక్షాయిని, మైసమ్మ, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

వైరాలోని బ్రాహ్మణపల్లి అగ్రహారంలో ఉన్న ఫిష రీస్ కాలనీ పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు బుక్స్' పెన్నులు' పెన్సిళ్ళు' ఎరైజర్స్' ను అందించా మని గతంలో కూడా పాఠశాలలకు బుక్స్' అంగన్వాడి కేంద్రాలకు మౌలిక సదుపాయాలు బీరువాలు' డ్రస్సులు' అందించా మనితెలిపారు .విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలకు బుక్స్ దాతల ద్వారా అందియ్యటానికి సిద్ధంగా ఉన్నామనితెలిపారు. చింతోజు నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు లయన్స్ సభ్యులు తాటి కొండ రాము కట్ల సురేష్ మిట్టపల్లి రాఘవరావు నరసింహారావు రామ కృష్ణ వార్డు కౌన్సిలర్ పణితి ఉషారాణి' రజిని' తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాలలో వన మహోత్సవం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

స్థానిక క్రాంతి జూనియర్ కళా శాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆధ్వర్యంలో: ఏక్ పెడ్ మాకే నామ్: అభియాన్, కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కళా శాల ఆవరణలో వన మహో త్సవ కార్యక్రమం నిర్వహిం చారు. దీనిలో భాగంగా ఆవరణ శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతు లేకపోతే రాబోయే కాలానికి ప్రాణవాయువు సమస్య ఎదురవుతుందని అందుకని :ఈచ్ వన్ వన్ ప్లాంట్ :నినాదంతో మొక్కలు నాటి పోషణ కూడా చూడాలని ముఖ్య ంగా విద్యార్థులు మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను మారుమూల గ్రామాలలో తెలియజేయాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తీసుకొని ఈ వన మహోత్సవంలో అందరిని భాగస్వాములను చేయాలని వివరిం చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ సి పి ఓ లింగా రావు, కృష్ణారావు, నాగలక్ష్మి ,వేణు, చైతన్య, మజీద్, పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకంలో డ్రాప్ అవుట్ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

## -షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖచే నిర్వహించబడుచున్న బెస్ట్ అవైలబుల్ పథకంలో డ్రాప్ అవుట్స్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ లో మూడవ తరగతి నందు (2) , నాలుగో తరగ తిలో (1), ఐదవ తరగతిలో(3) ఆరవ తరగతిలో (3 , ఏడవ తరగతి లో(2), ఎనిమిదో తరగతిలో (4) , 9వ తరగతిలో(5) సీట్లు, ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ లో ఏడవ తరగతి (3),ఎనిమిదవ తరగతి(9),తొమ్మిదవ తరగతి(1)సీట్లు, మొత్తం ఖాళీలు 33 వున్నాయని,అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కుటుంబంలో ఒక విద్యార్థి మాత్రమే పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల రూపాయలకు మించరాదని, ఖమ్మం జిల్లా చెందిన విద్యార్థులు మాత్రమే అర్హులని, పేర్కొ న్నారు. మీసేవ ద్వారా జారీ చేయబడిన కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు జతచేయాలని, 2023 -24 విద్యా సంవత్సరంలో చదివిన స్కూల్ బోనఫైడ్ సర్టిఫికెట్,ప్రోగ్రెస్ కార్డు , రెండు కలర్ పాస్ ఫోటోలు జత చేయాలని పేర్కొన్నారు. రెండో అంతస్తులో రూమ్ నెంబర్ 34 నందు ఈనెల 31వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారంలో పైన తెలుపబడిన ధ్రువీకరణ పత్రాలు జత చేసిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, లేనియెడల దరఖాస్తులు తిరస్కరించ పడతాయని ఇట్టి విషయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

# పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్...
## రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేదు

**సూర్య( మేజర్ న్యూస్)..**

తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ మోగనున్న ఎన్నికల నగారా! గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..పంచాయతీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఈ రోజు సీఎం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే సర్పంచ్ ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావొస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు అధికారులు పాల్గొన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి పంచాయతీల పాలనను ప్రత్యేకాధికారులకు అప్పగించిది ప్రభుత్వం. ఈ నెల 4తో




ఎంపీటీసీలు, జడ్పీటీసీల టర్మ్ ముగిసింది. మండల పరిషత్ ల బాధ్యతలను ఎంపీడీఓ పై ర్యాంక్ అధికారులకు, జిల్లా పరిషత్ ల బాధ్యతలను కలెక్టర్లు, అదరపు కలెక్టర్లకు అప్పగించింది ప్రభుత్వం.

# శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్‌లో బోనాలు పండుగ వేడుకలు










**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం శ్రీచైతన్య పాఠశాలలో బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో, బోనాలు మోసి ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణను పూలతో అలంకరించారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, "బోనాలు పండుగ మన సంప్రదాయాలకు ప్రతీక. చిన్నప్పటి నుంచే పిల్లలకు సంప్రదాయాల పట్ల మక్కువ పెంచాలి" అని అన్నారు. అందరూ కలసి ఆనందంగా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీ విద్య ,ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సైబర్ నేరగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న 3.4 లక్షలు గంట వ్యవధిలో ఫ్రీజ్

**-బాధితులు వేంటానే స్పందించి ఫిర్యాదు చేయడంతో నగదు సైబర్ నేరగాళ్ల ఖాతాలకు వెళ్లకుండా నిలిపివేత**

**-సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన వేంటానే 1930/ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే బాధితులకు మేలు..., -పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్**



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులకు మరింత వేగంగా మేలు జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదిం చేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాట పట్టి మాయమాటలతో అమాయకులను నమ్మించి అందిన కాడికి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆన్‌లైన్‌లో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా.. అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పెర్కొన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఓ యువతి కి చెందిన ఇన్స్టాగ్రామ్, వాట్సప్, టెలిగ్రామ్ అప్లికేషన్స్ లో వచ్చిన లింక్ ను క్లీక్ చేయడంతో రోజు వారిగా మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం వస్తుందని వచ్చిన మెసేజ్ నమ్మి విడతల వారిగా రూ. 3,43,000/- రూపాయలు పోగొట్టుకున్నారని, అయినప్పటికీ వేంటానే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలకు వెళ్లకుండా ఫ్రిజ్ చేయడం జరిగిం దన్నారు.అనాధికార ఇన్వెస్ట్మెంట్ పోర్టల్, గిఫ్ట్‌లు, కేవైసీ అప్డేట్, క్యాష్ బ్యాక్ ఆఫర్లు, స్కీములు,లోన్లు, జాబ్, వీసా, లాటరీల పేరుతో సైబర్ నేరస్తుల బారిన పడి డబ్బులు పోగొట్టు కుంటే మరో ఆలోచన లేకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫోన్ చేసి వివరాలు చెప్పిన లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ / పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తెలియని నంబర్ల నుంచి మెసేజ్‌లు, కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. మెసేజ్‌లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు.

# సింగరేణి(కారేపల్లి)లో కళాశాలలో రోబోటిక్ టెక్నాలజీ...




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 26)మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోబోటిక్ టెక్నాలజీని శుక్రవారం ప్రారంభించారు. మెకానికల్ ఇంజనీరింగ్ వోకేషనల్ విభాగం రోబోటిక్ టెక్నాలజీ ఆర్టినో ప్రోగ్రామింగ్ రోబోను ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం స్విచ్ ఆన్ చేశారు.ఈసంధర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నూతనంగా రోబోటిక్ టెక్నాలజీ ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం కళాశాలలో బోధన నూతన వరవడి కి రోటోటెక్నాలజీ నాంది పలుకుతుందన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞాన్నాన్ని అందిపుచ్చుకోని నూతన అవిష్కరణాలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు.ఈసంధర్బంగా ఆధ్యాపకులు దుర్గాప్రసాద్,సుధీర్, రాంబాబులు నాల్గు సర్వోమోటర్లు,సింగల్ గ్రిప్పర్ మానిప్యులేటర్ రోబోట్‌ను రూపకల్పన చేసి పని చేయించారు. అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# ఎస్సైలుగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన సిహెచ్. లింగయ్య, ఆర్. వెంకట రమణ, డి.బాలస్వామినాధం,ఎం. రామలింగా రెడ్డి లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**– అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మా టీచర్ మళ్లీ రావాలంటూ కన్నీరు పెట్టిన విద్యార్థులు

## -వీడ్కోలంటూ... భావోద్వేగానికి గురై... కన్నీటి వీడ్కోలు పలికారు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దాదాపు 11 ఏళ్ల పాటు విధులు నిర్వహించారు... విద్యార్థుల జీవితాలను మార్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. విద్యార్ధులతో మమైకమయ్యారు. ప్రస్తుతం బదిలీతో దూరం అవుతుండటంతో వారందరిలో ఉద్విగ్నత చోటు చేసుకుంది. మాటలల్లో వర్ణించలేని భావోద్వేగాలతో కన్నీటి పర్యంతమవుతూ వీడ్కోలు పలికారు...ఈ సన్నివేశం శుక్రవారం మండలం లో చోటు చేసుకుంది.మండల పరిధిలోని గువ్వలగూడెం ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు గా దాదాపు 11 ఏళ్లు పాటు ...పని చేసి బదిలీ పై వెళ్తున్న జీ.నాగమణి వీడ్కోలు,సందర్భంగా చోటు చేసుకుంది. 11 ఏళ్ల పాటు అదే స్కూల్ లో టీచర్ గా పని చేశారు.అక్కడి విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి మెలిసి ఉంటూ విద్యార్థుల విద్యాభివృద్ధి కి విశేషంగా కృషి చేశారు.వీడ్కోలు సందర్భంగా ప్రదానోపాధ్యాయురాలు విజయకుమారి మాట్లాడుతూ... కన్న కూతురును పంపిస్తున్నంత బాధగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు.అనేకమంది విద్యార్థులను గురుకుల పాఠశాలకు పంపించడంతో కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు.



అదేవిధంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కన్నీరు పెట్టారు.మా టీచర్ మళ్ళీ రావాలని రోధిస్తూ కోరారు.పలువురు మాట్లాడారు... ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి .బి. చలపతిరావు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు రాలు రత్నకుమారి, షకీరాబేగం, సిఆర్పి కె వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు.టి.గురవయ్య,అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన సొసైటీ చైర్మన్ శేఖర్ రెడ్డి.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



చింతకాని సహకార సంఘంలో చింతకాని గ్రామానికి చెందిన తిప్పట్ల వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య ఇటీవల కాలంలో అనారో గ్యంతో మృతి చెందారు.అతను గతంలో సి కే సి సి లోరుణం పొంది ఉన్నారు. అతనికి సంఘంలో గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నందున మంచూ రియా చెక్కును నామినిగా ఉన్న మృతుని భార్య తిప్పట్ల ఆదెమ్మ కు సంఘ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి ఇన్సూరెన్స్ చెక్కు ను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మారగాని శ్రీనివాస రావు సంఘ డైరెక్టర్ వలమల్ల రామారావు ఉన్నారు

# జిల్లాలోనే సంఘంను ఆదర్శంగా నిలిపేందుకు కృషి

## -సంఘం సభ్యులు అభ్యున్నతే ప్రధాన లక్ష్యం

## -డీసీఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోనే పైనంపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు పేర్కొన్నారు.మండలం లోని పైనంపల్లి సోసైటీ లో ఇటీవల మృతి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యుల కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ప్రీమియం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘం పరిధిలోని రైతాంగం కు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంఘం ద్వారా రుణమాఫీ పొందిన రైతులు తిరిగి రుణాలు పొందేందుకు అవసరమైన డాక్యూమెంట్లు ను



అందించాలని సూచించారు.సంఘం సభ్యులు అభ్యున్నతే ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో జగదీష్, ఉపాద్యాకుడు కలకుంట్ల శీను.సభ్యులు ఎడవల్లి తిరపయ్య, విజయ భాస్కర్ చల్లగుండ్ల వెంకటరామయ్య, కుక్కల సామేల్,గండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని తాసిల్దార్ బదిలీ.... నూతన తాసిల్దార్ గా

## - కే అనంతరాజు.....



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:-**

చింతకాని తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఏ రమేష్ బదిలీ అయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు చింతకాని తాసిల్దారుగా వచ్చిన ఏ రమేష్ కల్లూరు కు బదిలీపై వెళ్లనున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న కే అనంతరాజు నూతన తాసిల్దార్ గా రానున్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయానికి ఫ్రీజర్ బాక్స్ వితరణ



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

మండల ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు ఏన్కూరు గ్రామపంచాయతీ కార్యాలయానికి ఫ్రీజర్ బాక్స్ ను మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన మల్లెంపాటి లక్ష్మయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు శుక్రవారం అందజేశారు. శ్రీరామగిరి గ్రామపంచాయతీకి చెందిన మల్లేపాటి లక్ష్మయ్య జ్ఞాపకార్థం భార్య మల్లెపాటి తులశమ్మ,కుమారుడు మల్లెపాటి మాధవరావు మరియు కుటుంబ సభ్యులు వితరణగా అందజేస్తున్నామని తెలిపారు. పంచాయతీ కార్యాలయానికి ఫ్రీజర్ బాక్స్ అందజేసిన మల్లెంపాటి కుటుంబ సభ్యులకు ఎంపీడీవో ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీలో రెండో ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో ఉన్నాయని పంచాయతీ సిబ్బంది తెలిపారు. గతంలో అమరనేని వీరమ్మ ,చంద్రయ్యల జ్ఞాపకార్థం అమరనేని సుశీల,కృష్ణయ్యలు వితరణ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్ , ఎంపీఓ జీవిఎస్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాస్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు బుంగ ముత్యంకు ఘన నివాళి

## -నివాళులర్పించిన సీపీఐ నాయకులు భాగం, పోటు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు బుంగ ముత్యం(85) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం అయన మృతదేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తో కలిసి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు, సిపిఐ సీనియర్ నాయకులు పారా సుబ్బయ్య, మాజీ మధిర మార్కెట్ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బిఆర్ఎస్ నాయకులు వేమూరి ప్రసాద్, పారా ప్రసాద్, యంగల కనకయ్య, కాంగ్రెస్ నాయకులు పారా కోటేశ్వరరావు బుంగ రాములు, తెదేపా నాయకులు మరిదు బరకయ్య, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, శాఖా కార్యదర్శి బెజవాడ నరేష్, బుంగ నరసింహ, బుంగ భూసి, గుంపుల జయరాజు తదితరులున్నారు.

# నివేదిక సమీక్షలతో ముగిసిన సర్వ సభ్య సమావేశం




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిషత్ సర్వసభ్య చివరి సమావేశం నివేదికలతో సరిపెట్టారు. శుక్రవారం ఎంపీపీ వజ్జా రమ్య అధ్యక్షతన సమావేశం ను నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు సమావేశం కు డుమ్మా కొట్టారు.ఎంపీటీసీ సభ్యులు కూడ చివర సమావేశం కనుక వారు అంతగా పట్టించుకోలేదు. సమావేశం కు హజరైన మండల అధికారులు శాఖపరమైన నివేదికలను చదివి వినిపించారు. మండలం లోని సదాశివాపురం, కట్టుకాచారం,పైనంపల్లి గ్రామాల వద్ద నూతనంగా చెక్ డ్యామ్ లు మంజూరైనన్నట్లు ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీడీవో యం.యర్రయ్య, ఇంచార్జి తహశీల్దార్ ఇమ్రాన్,మండల పంచాయతీ అధికారి శివ. విద్యుత్ ఏఈ కె.రామారావు,ఐసీడీఎస్ సీడీపీవో బాలా త్రిపుర సుందరీ,ఐకేపీ ఏపీయం అశోక రాణి,ఈజీఎస్ ఏపీవో సునీత,మండలవిద్యాశాఖ అధికారి చలపతిరావు,వైద్య అధికారి గీత,ఏవో అరుణకుమారి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి



**–డిపిఓ కిషన్ నాయక్.**

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డిపిఓ కిషన్ నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శులను, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని జన్నారం ఎస్టి కాలనీ, రేపల్లెవాడ, నాచారం, ఏన్కూరు గ్రామపంచాయతీలో డిపిఓ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని.డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆయన కోరారు. ఇళ్లలోని తొట్లలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటర్ ట్యాంకులను శుభ్రపరుస్తూ క్లోరినేషన్ టెస్ట్ చేసి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, నారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు పి శ్రీనివాస్, డి కృష్ణయ్య, బి బాలాజీ, పి ఉష, జే స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో వైభవంగా సీమంతాలు, అన్నప్రాసన



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆరు నెలల నిండిన గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ శాఖ ఏసీడిపిఓ వీరభద్రమ్మ మాట్లాడుతూ గర్బిణీలు ఎలాంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీలు రమాదేవి, శిరీష, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ తెలంగాణా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం



**సూర్య (మేజర్ న్యూస్):**
శనివారం మధ్యాహ్నం 1:00 ఖమ్మం పట్టణం లోని మినర్వా గ్రాండ్ బ్యాంకట్ హాల్ నందు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ తెలంగాణా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించను న్నట్లు తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు బేతి తిరుమల రావు, కార్యదర్శి టి. వి. పుల్లంరాజు సంయుక్త ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధులు గా జాతీయ అధ్యక్షులు శ్రీ కె అయ్యప్పదా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పైలా ఆడిమోహనరెడ్డి , తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు పార్థసారథి హాజరు అవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర జనరల్ బాడీ సమావేశాలకు రాష్ట్రం లోని అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరు అవుతారని తెలిపారు. అలాగే ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఇదే వేదికమీద జాతీయ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ జనరల్ బాడీ కి తెలంగాణా తో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

# ఖార్గిల్ సైనికుల పోరాటం మరువలేనిది

**–ఏన్కూరు ఎస్సై బాదావత్ రవి**

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**
కార్గిల్ సైనికుల పోరాటం మరువలేనిదని ఎస్సై బాదావత్ రవి అన్నారు.శుక్రవారం ఖార్గిల్ విజయ దివస్ ను పురస్కరించుకుని జాతీయ జండాలతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం గడ్డలు కట్టే మంచుకొండల్లో మడమ తిప్పని పరాక్రమం ప్రదర్శించి పాకిస్థాన్ ను ఖార్గిల్ నుండి తరిమికొట్టి కోట్లాది భారతీయుల ఆత్మ గౌరవాన్ని సగౌరవంగా నిలిపిన మన భారత సైనికుల పరాక్రమానికి జోహార్లని ఆయన అన్నారు.పాకిస్థాన్ పై ఖార్గిల్ యుద్ధంలో గెలిచి నేటికి పాతిక సంవత్సరాలు పూర్తి అయిందని ఈ విజయోత్సవాన్ని ప్రతీ భారతీయుడు గర్వంగా జరుపుకోవలసిన రోజని, సైనికుల ధైర్య సాహసాలను ప్రతిఒక్కరు కొనియాడాలని ఆయన కోరారు.మాతృభూమి కోసం రెండు నెలల పాటు పోరాడి 559 మంది సైనికులు వీరమరణం పొంది రక్త తిలకం దిద్ది విజయం సాధించిన రోజని ఆయన తెలిపారు.అనంతరం ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించి ఖార్గిల్ యుద్ధంలో





వీరమరణం పొందిన అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరు నాగేశ్వరావు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మల్లారపు లక్ష్మీనర్సు, పోలీసు సిబ్బంది ఆనందరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యానికి పెద్ద పీట....

**–ఇది జన రంజక బడ్జెట్.......**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు రావు కిసాన్ సెల్లు అధ్యక్షులు కొప్పుల గోవిందరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను సంతృప్తి పరిచే విధంగా ఉన్నది అన్నారు. రైతులుకు , ఉద్యాన శాఖ లకు, గ్రామీణ ప్రాంతాల అభ్భృద్ధికి, బిసి , ఎస్సీ, ఎస్టీలకు , విద్యా, వైద్యం లకు కూడ నిధుల కేటాయింపు బాగుంది.రైతే రాజు పల్లే సీమలు అబివృద్ధి చెందితే నే దేశం అభివృద్ధి చెందినట్లు అనే నానుడి ని నిజం చేస్తూ ఈ బడ్జెట్ లో నిధుల కేటాయింపు జరిగినదనివందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్ని



వర్గాలను సంతృప్తి పరిచే విధంగా రాష్ట్ర బడ్జెట్ ను తీర్చి దిద్దిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖమంత్రి వర్యుల శ్రీ మల్లు భట్టివిక్రమార్క కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగర్జున, మండల కాంగ్రెస్ నాయకులు, కంచం కోటేశ్వరరావు, షేక్ మజీద్, ఇటికరాల లెనిన్, ఆత్మకూరి రవికుమార్, sk కాశిమ్, దండాలపాటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలు అమలు చేయాలి

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు గిరిజన మోర్చా వినతి**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల బహిరంగ సభలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని ఖమ్మం గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ప్రతిభద్ర సమర్పించారు.గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గళ్ళ సత్యనారాయణ సూచనతో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కాస్తున్నప్పటికీ గిరిజనులకు ఇచ్చిన హామీలు నిర్వహించలేదని అన్నారు. అంబేద్కర్ ద్వారా ఎస్సీ ఎస్టీలకు 12 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్ల పథకం జనాభా తమాషా ప్రకారం గిరిజలకు 12 శాతం రిజర్వేషన్లు, మైదాన ప్రాంతాలలో ఐ టి డి ఏ ఏర్పాటు, గిరిజన తండాలకు వేట 20 లక్షల రూపాయలు అభివృద్ధి, పోడు రైతులకు పట్టాల పంపిణీ తదితర హామీలను డిక్లరేషన్ లో పొందుపర్చారని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రాము రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి కృష్ణ రాథోడ్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దొడ్డ అరుణ రామారావు ప్రసాద్ రమేష్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి(కారేపల్లి)లో కళాశాలలో రోబోటిక్ టెక్నాలజీ...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 26)మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోబోటిక్ టెక్నాలజీని శుక్రవారం ప్రారంభించారు. మెకానికల్ ఇంజనీరింగ్ వోకేషనల్ విభాగం రోబోటిక్ టెక్నాలజీ ఆర్టినో ప్రోగ్రామింగ్ రోబోను ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం స్విచ్ ఆన్ చేశారు.ఈసంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నూతనంగా రోబోటిక్ టెక్నాలజీ ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం కళాశాలలో బోధన నూతన వరవడి కి రోటోటెక్నాలజీ నాంది పలుకుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞాన్నాన్ని అందిపుచ్చుకోని నూతన అవిష్కంణాలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈసంధ ర్భంగా ఆధ్యాపకులు దుర్గాప్రసాద్,సుధీర్, రాంబాబులు నాల్గు సర్వోమోటర్లు,సింగల్ గ్రిప్పర్ మానిప్యులేటర్ రోబోట్‌ను రూపకల్పన చేసిపనిచేయించారు.అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు.



# గురుకులంలో మెనూ పాటిస్తున్నారా.....!

## - పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి
## - ఎంపీడీఓ యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** గురుకులంలో మెనూ ఖచ్చితంగా పాటించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య ఆదేశించారు.మండలం లోని సింగారెడ్డిపాలెం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురుకులం అంతా కలియతిరిగారు. వంట గదులు,స్టోర్ రూమ్లు, విద్యార్థుల డైనింగ్ హాలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను కలిసి భోజనం ను మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు మెనూ ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. మెనూ ను పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. విద్యార్థినులను కంటికి రెప్పలా ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతి కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్ ను సవరించి 30 శాతం నిధులు కేటాయించాలి

**- ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన చేయకపోవడం సిగ్గుచేటు**
**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్**
**- ఎస్ ఎఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం, నిరసన.**




**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం కేటాయించకుండా కేవలం 7.3 శాతం కేటాయించారని వెంటనే బడ్జెట్ ను సవరించాలని,ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన చేయకపోవడం సిగ్గుచేటనీ మెస్ చార్జీలు,స్కాలర్ షిప్స్,రియంబర్స్ మెంట్ పెంపుకు నిధులు ఎక్కడా..? అన్ని తుడుం.ప్రవీణ్ ప్రశ్నించారు.స్థానిక ముస్తఫానగర్ లోని శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు యస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారని,దాని గురించి చర్చే లేదని విమర్శించారు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుందని, వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు ఫలహారం పంచినట్లు పంచారని ఆరోపించారు.యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవని, ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ప్రశ్ని%శీ%చారు.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారన్నారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్శిటీఅభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీ కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ,వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు.పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ ఐ భావిస్తోంది.గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3 శాతంనిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికినిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి దొంతేబోయిన.వెంకటేష్, నాయకులు మహేష్,నరేష్,సురేష్,మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో పేలుడు

**- సిబ్బంది స్పంధించటంతో తప్పిన ప్రమాదం...**
**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

**సింగరేణి(కారేపల్లి జూలై 26)**కారేపల్లి క్రాస్ రోడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్లో శుక్రవారం కేపాసిటర్ సెల్ పెద్దశబ్ధంతో పేలింది. అతి వేడికి కెపాసిటర్ సెల్ పేలటంతో సబ్ స్టేషన్లో పొగతో కూడి మంటలు ఎగిసాయి. సబ్ స్టేషన్లో ఉన్న ఏఈ విజయ్కుమార్ వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. సబ్ స్టేషన్కు విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను ఆర్పివేశారు. సబ్ స్టేషన్లో పెద్ద శబ్దం రావటం, పొగలు రావటంతో ఆప్రాంత వాసులు భయాందోళనకు గురైనారు. సకాలం స్పంధించటంతో మంటలు పెద్దయంత్రాలకు పాకుండా అడ్డుకోగల్గిగారు. కాలిపోయిన కేపాటిర్ విలువ రూ.50 వేలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఎర్రగడ్డ గ్రామపంచాయతీ కి వచ్చిన నూతన కార్యదర్శి తమ గ్రామ పంచాయతీ నీ ఆదర్శంగా తీర్చిదిచ్చేందుకు చర్యలు ప్రారంభించారు బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తూ మురికి కాలవలను శుభ్రం చేపిస్తూ పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు ఎలాగైనా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనుల్లో వేగవంతం చేస్తున్నారు తమ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు

**గ్రామ అభివృద్ధి మా లక్ష్యం**

గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం కాలువల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నాం లీకైన పైపులను సరిచేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తాం పంచాయతీ కార్యదర్శి

# రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

**- పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర**







**ఖమ్మం రూరల్ , సూర్య మేజర్ న్యూస్ :-**
మండలంలో రైతులందరికీ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ సీడ్స్ నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందజేయాలని పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నాగేంద్ర పేర్కొన్నారు సోమవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు విక్రయించాలని ఆయన కోరారు అనంతరం ఖమ్మం రూరల్ మండలం పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ముండల అధ్యక్షులుగా పెడెల్లి మహేష్ చౌదరి,జిల్లా ఈసీ మెంబర్ గా కూసు రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా వట్టేకోటి నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేంద్ర రామడుగు మనోహర్ బోడెపూడి, నాగేశ్వరరావు, గొర్రెపాటి మోహన్, రావుచౌదరి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# కుక్కల దాడిలో కనుజు మృతి...



**కొణిజర్ల సూర్య( మేజర్ న్యూస్)**..కుక్కల దాడిలో అడవి జంతువు కనుజు మృతి చెందిన ఘటన గుబ్బగుర్తి పంచాయతీలో పెద్దరంపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఆటవీప్రాంతంలో నుండి బయటకు రావడం వల్ల సంచారం చేసే కుక్కలు కనుజుపై దాడి చేయటం వల్ల పలు చోట్ల గాయలై మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి సమాచారం ఇచ్చారని సెక్షన్ అధికారి రామ తెలిపారు.దానిని పరిశీలించి స్థానిక పశువైద్యాధికారితో కనుజుకు పంచనామా నిర్వహించి అటవీ ప్రాంతంలో ఖననం చేశారు.

# కారేపల్లిలో కార్గో బుకింగ్ సెంటర్ ప్రారంభం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

**సింగరేణి(కారేపల్లి జూలై 26)**మండల కేంద్రంలోని తెలంగాణ ఆర్టీసీ కార్గో బుకింగ్, డెలివరీ సెంటర్‌ను కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరావులు శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా టీజీఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ బీ.వీరభద్రం, ఎస్‌కే.మునీర్ పాషా లు మాట్లాడుతూ మండల కేంద్రంలో కార్గో బుకింగ్ సేవలతో పరిసర ప్రాంతాల ప్రజలు, దుకాణాదారులు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.తక్కువ ఖర్చుతో వస్తువుల సురక్షిత డెలివరీకి కార్గొ పెరెన్నికగన్నదన్నారు.ఆర్టీసీ కార్గో సేవలు వినియోగించుకోవాలని కోరారు.

## వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో వనమహోత్సవం...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

**సింగరేణి(కారేపల్లి జూలై 26)**ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం అప్పాయిగూడెంలో శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. అప్పాయిగూడెం నాబార్డ్ గోదాంలో పరిసరాలలో నిర్వహించిన వన మహోత్సవంలో వివిధ రకాల మొక్కలను అధికారులు,సిబ్బంది నాటారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిర్వాహణలో ఉన్న అన్ని గోదాములు, కార్యాలయాలలో వనమహోత్సవాలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యన్.శ్రీనివాసరావు, సిబ్బంది సిహెచ్, లక్ష్మయ్య, వై.మధు, ఎస్.కె మునీర్, జి.రంజిత్. కే.శ్రీనివాసరావు, ఎం.సదానందం పీ.హరికఅష్ణ బి.చంద్రశేఖర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగ లక్ష్మి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రక్తపరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 26** : శుక్రవారం నాడు, కల్లూరు లోని ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలను జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి( కల్లూరు )డాక్టర్ సీతారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు తప్పుడు నివేదికలు ఇచ్చి వారిని భయ భ్రాంతులకు గురి చేయవద్దని, డెంగీ అనుమానిత కేసులు ఉన్న యెడల ప్రభుత్వ దావఖానాకు పంపించాలని, ప్రభుత్వ నిర్ణయించిన ధరలను మాత్రమే ప్రజల వద్ద వసూలు చేయాలని, అన్ని రక్త పరీక్షా కేంద్రాలు వైద్య ఆరోగ్యశాఖ అనుమతితో మాత్రమే నిర్వహించాలని,అర్హత కలిగిన టెక్నిషియన్ మాత్రమే పరీక్షలు చేయాలనీ,గడువు దాటిన రక్తపరీక్ష కేంద్రాలు క్రమం తప్పకుండా రెన్యువల్ చేయించుకోవాలని, ఇట్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని వారిని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న రక్త పరీక్ష కేంద్రాలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. న్యూ ప్రతాప్ ల్యాబ్ నందు బయో కెమిస్ట్ లేకుండానే అనలైజర్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి,షో కాజ్ నోటీస్ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారి డాక్టర్. నవ్యకాంత్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేవతి,సూపర్వైజర్ రామారావు, చార్లెస్ పాల్గొన్నారు

# తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకోవాలి: ఎస్సై రామారావు

### - సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి
### - పదవ తరగతి జీవితంలో ముఖ్యమైన ఘట్టం






**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించటానికి పడుతున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని ఖమ్మం రూరల్ ఎస్ ఐ రామారావు అన్నారు. గురువారం మండలంలోని జలగం నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని కష్టపడే తత్వంతో ఇష్టపడి చదువుకోవలన్నారు. విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధులు, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల పై అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న తీరును మరియు ఉదయం మరియు సాయంత్రం జరుగుతున్న ప్రత్యేక తరగతులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి జీవితానికి ముఖ్యమైన ఘట్టం కాబట్టి శ్రద్ధగా చదువుకోగలరని సూచించారు. మీకు ఏదైనా సమస్య వచ్చినా మీకు నేను అండగా ఉంటాను అని అభయమిచ్చారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు శ్యామ్సన్ హిందీ ఉపాధ్యాయులు షాబుద్దీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ జీవితం స్ఫూర్తిదాయకం..

### - జీవితాంతం..సిద్ధాంతాన్ని వీడని నేత రాయల చంద్రశేఖర్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 26)సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ యాభై ఏళ్ల విప్లవ పోరాటాల జీవితం స్ఫూర్తిదాయమని మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు.సింగరేణి మండలం టేకులగూడెంలో రాయల చంద్రశేఖర్ ను స్మరిస్తూ సంతాప సభ ను నిర్వహించారు. ఈసభలో రాయల చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రాజకీయంగా సిద్ధాంతపరంగా సరి అయిన ప్రజాపంథా కోసం పనిచేసిన మహోనీయుడని కొనియాడారు. ఆయన జీవితంలో ఎన్నో ఆటుపోట్లను, భౌతిక దాడులు, విమర్శలను, వేధింపులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన నిజమేనా కమ్యూనిస్టు బిడ్డ అన్నారు. ఢిల్లీలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోసించారని, తెలంగాణలో అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. చంద్రశేఖర్ ఆకస్మిక మృతి భారత విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల28 న ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించే సంస్మరణ సభ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, నాయకులు గుమ్మడి సందీప్, గుగులోత్ తేజ్య, ఎన్వీ రాకేష్, భాస్కర్, లకుపతి, రంగ్య, పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, తాటి పాపారావు, కొయ్యల శ్రీనివాస్, వేములపల్లి వీరన్న, బోస్, వెంకటేశ్వర్లు, అనసూయ, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలు అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన మొర్చా వినతి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల బహిరంగ సభలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని ఖమ్మం గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ప్రతిభద్ర సమర్పించారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గళ్ళ సత్యనారాయణ సూచనతో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కాస్తున్నప్పటికీ గిరిజనులకు ఇచ్చిన హామీలు నిర్వహించలేదని అన్నారు. అంబేద్కర్ ద్వారా ఎస్సీ ఎస్టీలకు 12 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్ల పథకం జనాభా తమాషా ప్రకారం గిరిజలకు 12 శాతం రిజర్వేషన్లు, మైదాన ప్రాంతాలలో ఐ టి డి ఏ ఏర్పాటు, గిరిజన తండాలకు వేట 20 లక్షల రూపాయలు అభివృద్ధి, పోడు రైతులకు పట్టాల పంపిణీ తదితర హామీలను డిక్లరేషన్ లో పొందుపర్చారని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రాము రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి కృష్ణ రాథోడ్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దొడ్డ అరుణ రామారావు ప్రసాద్ రమేష్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు



# నూతన కార్యదర్శిగా సాలె ఉపేందర్



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని గట్టుసింగారం గ్రామ నూతన పంచాయితీ కార్యదర్శిగా సాలె ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి నుండి ఇక్కడికి బదిలి పై వచ్చారు.ఇక్కడ పని చేసిన కార్యదర్శి అంజి బదిలి పై కాకరవాయి వెళ్ళారు.కాగా మేడిదపల్లి గ్రామాన్ని మండలంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపారు.దీనికి గాను ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా ఉపేందర్ గత జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ చేతులు మీదుగా రెండు సార్లు అవార్డు అందుకున్నారు.విధి నిర్వహణలో భాగంగా గ్రామంలోని ప్రజలతో మమేకమై,తోటి ఉద్యోగులు,అధికారులతో సత్సంబంధాలు కొనసాగించి మన్ననలు పొందారు.

# రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి. అన్నారపు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** సేవ హృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వివక్షను చూపిందని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు.వెంకటేశ్వర్లు ఆరోపించారు.2024-25 సంబంధించి రాష్ట్ర బడ్జెట్ 2,91,191 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం అట్టి బడ్జెట్లో సేవ వృత్తిదారులకు ఆశించినంత కేటయుంచకుండా చేయటం బాధాకరమని,రజక వృత్తిదారుల సంక్షేమ రుణాలకు కేవలం 30 కోట్లు మాత్రమే కేటాయిం, కమ్యూనిటీ సర్వీస్ లైన దోబిగాట్లకు కేవలం మూడు కోట్లు మాత్రమే బడ్జెట్లో పొందుపరిచారని ఉచిత విద్యుత్ గత సంవత్సరం విద్యుత్ సంస్థకు 100 కోట్లు బకాయి ఉందని చెప్పిన ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఉచిత విద్యుత్ 150 కోట్లు కేటాయించారని, రజక వృత్తిదారుల సొసైటీలు 3400 లకు పైగా ఉన్నప్పటికీ వాటికి సుమారు 500 కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రజకుల సంక్షేమానికి 30 కోట్లు కేటాయించడంపై ఆవేదన వ్యక్తం చేశారు.మోడ్రన్ ధోబి గట్ల నిర్మాణానికి ,డ్రై క్లినిక్ వృత్తి శిక్షణ ఉపాధి కల్పన కొరకు 500 కోట్లు అవసరం ఉండగా కేవలం మూడు కోట్లుతో సరిపెట్టుకొని చేతులు దులుపుకుందని విమర్శించారు.హృత్తిలో ప్రమాదం శాత్తు చనిపోయిన ప్రతి ఒక్కరికి 6లక్షల ఎక్సిగ్రెస్ ఇవ్వాలని,రజక వృత్తిదారుల సంక్షేమానికి 1000 కోట్లు కేటాయుంచలని జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.

# మండలప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా ప్రతినిధుల పాలకమండలి సర్వ సభ్య సమావేశం ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి జడ్పీటీసీ శీలం కవిత తో పాటు మండల ప్రజా పరిషత్ కు ఎన్నికైన 14 మంది ఎంపీటీసీలు హాజర య్యారు.2019 ఆగస్టు 6న ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ప్రమాణ స్వీకా రం చేసిన వీరి పదవీకాలం ఆగస్టు నెల 5 తో పూర్తికానుంది. ఈ సందర్బంగా వారికి ఇదే చివరి సర్వ సభ్య సమావేశం కావడంతో ప్రజా సేవలో ముఖ్య భూమికను పోషించిన ప్రజా ప్రతినిధులుగా తాము కొన్ని ముఖ్య,జఠిలమైన సమస్యలను పరిష్కరించా ల్సిన బాధ్యత తమపై ఉందని నివేదికలో సమర్పించిన సమస్యలు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను కోరారు.గత ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి,సమస్యల పరిష్కారం పట్ల ప్రజా సేవలో తాము ఎన్నో అనుభవాలను పొందా మని,కరోనా మహమ్మరి ప్రజల పై విజృంభన వలన రెండు సంవత్సరాలు పదవికి న్యాయం చేయలేక పోయామని తెలిపారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత,కుటుంబ జీవితాన్ని కూడా పట్టించు కోకుండా గ్రామాభివృద్ధిలో తమ మార్క్ చూపించాలని తపన పడ్డట్లు గతాన్ని నెమరేసుకున్నారు.పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఎంపీపీ, జడ్పీటీసీ ఎంపీటీసీ సభ్యలకు ఎంపిడివో ఆధ్వర్యంలో శాలువా కప్పి పూల మాలలతో సత్కరించి వారి పదవీకాలంలో చేసిన ప్రజాసేవలను కొనియాడారు.ఎంపీపీ శిరీష మాట్లాడుతూ తాను ఎంపీటీసీగా గెలవడానికి, ఎంపీపీగా ఎన్నిక కావడానికి కృషిచేసిన పెద్దలందరికీ రుణపడి ఉంటానని అన్నారు.తాను ఐదు సంవత్సరాల పదవీకాలంలో పార్టీలకు అతీతంగా అన్ని



పార్టీల నాయకులతో,అన్ని వర్గాల ప్రజలతో కలిసి పని చేశానని తెలిపారు.తన తోటి 14 మంది ఎంపీటీసీల కృషి సహకారంతో మన మండల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలియజేశారు. మండలంలో సిసి రోడ్లు, రైతు వేదికలు,ఇతర అభివృద్ధి పనులు మీ అందరి సహకారంతో చేశామని అన్నారు.అన్ని గ్రామాల ఎంపీటీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. మండలంలో పనిచేస్తూ బదిలీ పై వెళ్లిన సూపరిండెంట్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, పంచాయితీ కార్యదర్శు లకు సన్మానం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మన్నె,ఉషా శారద, ఎంపీడీవో బి. సురేందర్, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి.శివ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమందల సామేలు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు,ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు వివిధ పార్టీ నాయకులు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి ఆయకట్టును రెండో జోన్లకి తీసుకువచ్చేలా సిద్ధం చేసి, కాల్వల నిర్మాణానికి బడ్జెట్లో 500 కోట్లును అంచనా వ్యయంగా పొందుపరిచిన సందర్భంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు 3 వ జోన్ లో ఎర్రుపాలెం మండలం పూర్తిగా మధిర మండలంలో కొన్ని గ్రామాలు ఉన్నాయిని సాగర్ టెయిల్ ఎండ్ కావడంతో వానాకాలం సీజన్లోనూ సాగునీరు అందడం లేదుఅని ఆయన దృష్టికి తీసుకు వెళ్ళగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి ఆయకట్టును రెండో జోన్లోకి తీసుకువచ్చాలా ప్రతిపాదన సిద్ధం చేశారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపరెడ్డి నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎస్కే ఇస్మాయిల్, క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల వెంకట నరసయ్య, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, రాజీవ్ గాంధీ, శీలం వెంకట్రాంరెడ్డి,యన్నం పిచ్చిరెడ్డి,గుడ్డేటి బాబురావు,దేవరకొండ శ్రీనివాసరావు, కర్నాటి సుధాకర్ రెడ్డి,చిన్న పుల్లారెడ్డి,రంగారావు,అనిల్,ఎ సర్పంచులు,ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో..... ప్రజా రంజిక బడ్జెట్

**- సామాన్య ప్రజలకు లాభం చేకూర్చే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు**

**- మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ సాక్షిగా ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ తెలంగాణ రైతులంతా ఎప్పటినుండో ఎదురు చూస్తున్న 2లక్షల రుణమాఫీని మాఫీ చేసిన ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం మొదటి బడ్జెట్లో 2.91.159 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి ఇది ప్రజా పాలన అని నిరూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పాలేరు శాసనసభ్యులు రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన తెలిపారు. పాలేరు అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సారించి నియోజవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ జరుగుతూ తిరుగుతూ గ్రామాల సమస్యలు తెలుసుకొని కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికి తీసి వాటి సమస్యల పరిష్కారానికి పాటుపడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అదే తడువుగా అధికారులు మంత్రి సూచించిన విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు దృష్టి సారించి తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీర తండ నుండి హైదర్ సాయిపేట వరకు తుమ్మలచెరువు కట్ట మరమ్మతులతో పాటు బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు కోటి 60 లక్షల రూపాయలతో వ్యయంతో పనులు ప్రారంభించారు. ఆ ప్రాంత ప్రజలు మంత్రి పొంగులేటి రావటం వల్లనే మా రోడ్డు నిర్మాణం జరుగుతుందని రాష్ట్రాలు మారిన ప్రభుత్వాలు మారిన మా సమస్య పొంగులేటి వాళ్ళనే తీరిందని ప్రజల చిరకాల కోరికని నెరవేర్చిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు అభివృద్ధి పథంలో నడుస్తుందని అతి త్వరలోనే తిరుమలయపాలెం మండలంలో 2500 ఎకరాల్లో 12 టీఎంసీల నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించబోతున్నారని పొంగులేటి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే పాలేరు మరో కోనసీమ కాబోతుందని ఆయన తెలియజేశారు.



సూర్య
www.suryaa.com
శనివారం 27 జూలై 2024

## పేద విద్యార్థులకు ఉచితంగా హ్యాండ్ రైటింగ్ క్లాసులు అందిస్తున్నాం

### – విద్యారత్న అవార్డు గ్రహీత హుస్సేన్



పినపాక, సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఉచితంగా హ్యాండ్ రైటింగ్ క్లాసులో నిర్వహిస్తున్నామని విద్యారత్న అవార్డు గ్రహీత హుస్సేన్ తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత హ్యాండ్ రైటింగ్ క్లాసులు క్లాసులు ప్రారంభించారు. వివేకానంద ఉచిత గ్రూప్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి, చెన్నారెడ్డి కోరడంతో ఈ క్లాసులు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వివేకానంద ఉచిత గ్రూప్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలియజేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగానే హ్యాండ్ రైటింగ్ క్లాసులు నేర్పుతున్నామని తెలిపారు. రెండు నెలల పాటు ఉచితంగా హ్యాండ్ రైటింగ్ క్లాసులు నేర్పుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సమ్మయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జానంపేట నూతన సెక్రటరీగా ఖాజా హుస్సేన్



పినపాక, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని జానంపేట గ్రామ పంచాయతీ నూతన సెక్రటరీగా ఖాజా హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా అశ్వాపురం మండలం జగ్గారం నుండి జానంపేట కు వచ్చినట్టు తెలిపారు. అనంతరం ఆయన గ్రామపంచాయతీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పారిశుద్ధ్య విషయంలో అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని తెలియజేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించి గ్రామపంచాయతీని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలపడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చు అని తెలియజేశారు.

## ఘనంగా డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని పాటించటం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని పినపాక ఎంపీడీవో రఘువరపు రామకృష్ణ తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలపరిధిలోని గోపాలరావుపేట, మల్లారం, జానంపేట, పినపాక గ్రామాలలో ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖల ఆద్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ స్థానికులతో మాట్లాడుతూ వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని తెలిపారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని నిలవఉంచకూడదని, కొబ్బరి బోండాలు, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు వంటివి ఇళ్ల పరిసరాలలో ఉంచకూడదని సూచించారు. నీరు నిల్వ ఉన్న గుంటలను గుర్తించి ఆయిల్ బాల్స్, తేమోపాస్ స్ప్రేయింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు పి. ఉమామహేశ్వరరావు, జైపాల్ రెడ్డి, రహీం ,ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, పంచాయతీ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు ఎదురైన సింగరేణిని కాపాడుకుంటాం

### – ఆగష్టు నెలలో కార్మికులకు లాభాల బోనస్‌లు ఇచ్చే ఏర్పాటు
### – కార్మికులపై ఇన్‌కమ్ టాక్స్ భారం లేకుండా చేస్తాం
### – రెండేళ్ళకనే సింగరేణి ఎన్నికలకు వెళ్లాం
### – ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికి సింగరేణి సంస్థను, సింగరేణిలోని బొగ్గు బ్లాకులు వేలంపాట లేకుండా కాపాడుకుంటామని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికవర్గానికి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించేందుకు కృషి చేస్తామని గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికవర్గానికి ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రామగుండం ఏరియాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కొత్తగూడెంలో కూడా కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో పాటు స్పెషాలిస్ట్ వైద్యుల నియామకాన్ని కూడా చేపట్టేందుకు కృషి జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కారుణ్య నియామకాల కోసం వారసులకు 35 యేళ్ళ వయసు వరకు అవకాశం కల్పిస్తామంటూ పదేళ్ళు గడిచినప్పటికి ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే కారుణ్య నియామకాల వారసులకు 35 నుండి 40 యేళ్ళకు వయసు పెంటి ఉద్యోగ నియామకాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని ఈ మేరకు సింగరేని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో నిర్ణయం కూడా జరిగిందన్నారు. గత ప్రభుత్వం 425 మంది కార్మికవర్గానికి నియామక పత్రాలు అందించిందని ఆ కార్మికవర్గం ఒక రోజు మస్టర్ వేసుకోగానే వాటన్నింటిని నిలపివేసిందని వ్యాఖ్యనించారు. ఆనాడు నిలిచిన 425 మందికి త్వరలోనే ఒక దఫా నియామక పత్రాలను అందించి సింగరేణిలో ఉద్యోగులుగా నియమించడం జరుగుతుందన్నారు. అడ్రియల్ ప్రాజెక్టులో మరోక నూతన బొగ్గుగనిని ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆ బొగ్గుగని ద్వారా రోజుకు 1000 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని పేర్కొన్నారు. పదేళ్ళ క్రితం ఒరిస్సాలో బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి నైనీ బ్లాక్‌ను కేటాయించడం జరిగిందని ఇంతకాలం పాటు ఆ ప్రాంతంలో ఒక్క పెల్ల బొగ్గు కూడా ఉత్పత్తి జరగలేదన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి అక్కడి ముఖ్యమంత్రితో చర్చించి బొగ్గు ఉత్పత్తికి అనుమతులను తీసుకువచ్చారని వివరించారు. నైనీ బొగ్గుబ్లాక్ క్యాప్టివ్ మైన్‌గా గుర్తించడం వలన అక్కడి నుండి బొగ్గు రవాణా చేసుకోవడం ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉంటాయని ఈ నేపథ్యంలోనే అక్కడ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తికి అక్కడి బొగ్గును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి 1000 కోట్ల మేరకు లాభాలు వచ్చే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే శ్రీకారం చుట్టడం జరిగిందని, థర్మల్ విద్యుత్‌తో పాటు సోలార్ పవర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా పవన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 72.08 మిలియన్ టన్నులు యావత్ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి జరిగిందని తద్వారా సంస్థకు రూ. 3000 కోట్ల లాభాలు వచ్చే అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని అవి పూర్తికాగానే సింగరేణియులకు లాభాల వాటాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించనుందని తెలిపారు. ఆగష్టు 2వ తేదీ వరకు ఆ లాభాలను చెల్లించేందుకు చర్యలు చేపడతామన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో రెండేళ్ళ వరకే గుర్తింపు సంఘంగా ఉంటుందని అంగీకరించడం జరిగిందని ఆ మేరకు ఎన్నికల్లోకి వెళ్లమన్నారు. కోయగూడెం, సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్ బొగ్గుగనులతో పాటు మిగిలిన బొగ్గు బ్లాకులను కూడా వేలం పాట లేకుండా సింగరేణికి కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందన్నారు. రాయల్టి రూపంలో సంస్థపై ఆర్థికభారం పడుతుంది కాదా.... ఒక విలేకరి ప్రశ్నించగా ఆ రాయల్టి రూపంలో చెల్లించే పైకం రాష్ట్ర ప్రభుత్వానికే వస్తుంది.... కదా అని జవాబిచ్చారు. సింగరేణి సంస్థ ద్వారా 104 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉందని ప్రస్తుతం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని వేలంపాట కాకుండా ఓపెన్‌కాస్ట్ బొగ్గుగనులను సింగరేణికి అప్పగిస్తేనే బొగ్గు ఉత్పత్తి నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించుకోగలుగుతామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి త్యాగరాజన్, నాయకులు ధర్మపురి సమ్మయ్య, కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ వైస్‌ప్రెసిడెంట్‌లు ఎండి.రజాక్, పితాంబరం, నాయకులు ఆల్బర్ట్, కె.నాగభూషణం, రాజేశ్వరరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలలో 35 శాతం వాటా కార్మికుల కు చెల్లించండి

### –సింగరేణి అన్ని ఏరియాల్లో ఈ.ఎస్.ఐ హాస్పిటల్స్ ఏర్పాటు కు చొరవ చూపండి
### –కాంట్రాక్టు కార్మికుల కు అన్ని బ్యాంకుల ద్వారా 30 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలి
### –సి అండ్ ఎం డి కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి కి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాల నుంచి ప్రోత్సాహం కింద 35 శాతం వాటా కార్మికులకు, ఉద్యోగులకు చెల్లించాలని సి అండ్ ఎం డి బలరాం నాయక్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ లు వినతి పత్రం అందజేస్తూ కోరారు. శుక్రవారం హైదరాబాద్లో సింగరేణి భవన్ లో సి అండ్ ఎం డి కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో గత 24 సంవత్సరాలుగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం ద్వారా సంస్థ లాభాలను ఆర్జిస్తుందని వారు తెలిపారు . సింగరేణి లో ఉద్యోగులు, సూపర్‌వైజర్‌లు, అధికారులు మరియు కార్మిక సంఘాలు చేసిన సమిష్టి కృషి వల్ల బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2023-24 సంవత్సరానికి 70 మిలియన్ టన్నుల సాధించగలమని మరియు కంపెనీ ద్వారా అధిక లాభాలను కూడా ఆర్జిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సింగరేణి లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని మరియు 2222.46 కోట్ల లాభాలను ఆర్జించిందని వారు గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి, ప్రభుత్వం కంపెనీ ఆర్జించిన పన్ను తర్వాత లాభాలలో 32 శాతం వాటా ను యూనియన్ నాయకులు చేసిన డిమాండ్ మేరకు ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకంగా అక్టోబర్ 16, 2023న బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నుల కు చేరుకునే అవకాశం ఉందని మరియు అత్యధిక లాభాలను కూడా వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకం కింద నికర లాభాలలో కనీసం 35 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రకటించడానికి ఏర్పాట్లు చేస్తూ వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు అన్ని ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ.ఎస్.ఐ హాస్పిటల్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని వారు కోరారు. అలాగే సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అన్ని బ్యాంకుల లో వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తో పాటు తదితరులు ఉన్నారు.

## జామే మసీద్ అధ్యక్షకార్యదర్శులు గా తిరిగి ఎన్నికైన ఫయాజ్ ఉల్ హస్సేన్ , ఇబ్రాహీం ఖురేషి

పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–
పట్టణ పరిధి లోని అబ్దుల్ కలాం టవర్ సెంటర్ లోని జామే మసీద్ లో శుక్రవారం నిర్వహించిన జామే మసీద్ అధ్యక్షా, కార్యదర్శుల ఎన్నికలలో అధ్యక్షా పదవికి పోటీ చేసిన ఎమ్ డి ఫయాజ్ ఉల్ హస్సేన్ ఏకగ్రీవం గా ఎన్నిక కాగా, కార్యదర్శి పదవికి మోజువాణి పద్ధతిలో నిర్వహించిన ఎన్నికలలో ఎమ్ డి ఇబ్రాహీం ఖురేషి కార్యదర్శి గా ఎన్నికైయ్యారు. గతం లో ఉన్న పాత కమిటీ ని సుమారు రెండు నెలల క్రితం రద్దు చేసి, ఖాజా అహ్మద్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ని నియమించారు. ఈ నెల 12 న జామే మసీద్ పరిధి లో ఉన్న రెండు మసీదుల తో పాటు, జామే మసీద్ లో జులై 26 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తు లను ఈ నెల 25 సాయంత్రం వరకు మసీద్ కార్యాలయం లో అందచేయాలని కోరారు. అయితే అధ్యక్షా పదవి కి కేవలం ఒక దరఖాస్తు మాత్రమే రావటం తో అధ్యక్షా పదవికి పోటీ లో ఉన్న ఎమ్ డి ఫయాజ్ ఉల్ హస్సేన్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. ఇది ఇలా ఉండగా కార్యదర్శి పదవికి మొత్తం ముగ్గురు నామినేషన్ వేశారు. వీరిలో ఇబ్రహీం ఖురేషి, మాజిద్ ఖురేషి, గౌస్ పాషా లు ఉన్నారు. శుక్రవారం నమాజు అనంతరం జరిగిన కార్యదర్శి పోటీలలో మోజువాణి పద్ధతిలో నిర్వహించిన ఎన్నికలలో ఇబ్రహీం ఖురేషి కంటే మాజిద్ ఖురేషి, గౌస్ పాషా లకు తక్కువ మెజార్టీ రావటం తో స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఖాజా అహ్మద్ , ఇబ్రహీం ఖురేషిని, కార్యదర్శి గా ప్రకటించారు.ఒక సందర్భంలో కార్యదర్శి ఎన్నిక ఉద్రిక్త వాతావరణం మధ్య కొనసాగింది. ఒక దశ లో





తోపులాట కూడా జరిగింది. అయితే ముస్లిం పెద్దలు జోక్యం చేసుకొని కార్యదర్శి ఎన్నిక సజావుగా అయ్యేటట్లు చూడడంతో వివాదం సద్దు మణిగింది. జామే మసీద్ అధ్యక్షా, కార్యదర్శులుగా ఎన్నికైన ఫయాజ్ ఉల్ హస్సేన్ , ఇబ్రాహీం ఖురేషి లను పలువురు ముస్లిం పెద్దలు అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్ డి ఫయాజ్ ఉల్ హస్సేన్, ఎండి ఇబ్రాహీం ఖురేషి లు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగెందుకు సహకరించిన స్టీరింగ్ కమిటీకి, ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో తాము చేపట్టబోయే పనులకు కూడా ఇదే రకమైన సహకారం అందించాలన్నారు. మరో వారం రోజులలో మిగితా కమిటీ సభ్యులను ఎన్నుకొని, పూర్తి స్థాయి కమిటీ ని ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే పాయంకి ధన్యవాదాలు తెలియజేసిన ఆదివాసి సంఘాలు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–
పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రపంచ ఆది వాసీ దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిం చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ఎమ్మెల్యే ల సంతకాలు తీసుకుని ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డినీ కలిసి మెమోరాండం ఇచ్చి మాట్లాడటం జరిగింది.వారు దానికి స్పందించి పరిశీలన చేస్తానని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ ఎమ్మెల్యేలు , వారందనీ క్రోడీకరించి సంతకాలు సేకరించి ప్రత్యేక కృషి చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆదివాసీ సమాజం తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

## ప్రజా పాలనకు ఈ బడ్జెట్ నిదర్శనం

### –హర్షం వ్యక్తం చేసిన గద్దల రమేష్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆశయాలకు, పేద ప్రజల సంక్షేమానికి, తెలంగాణ ప్రజల అభివృద్ధికి అనుకూలంగా ఉందని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం గద్దల రమేష్ మాట్లాడుతూ స్త్రీ శిశుసంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో, పాటు బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేశారని వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించారని గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేసారు. గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీకి, నిధులు కేటాయించారని అన్ని వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఈ బడ్జెట్ నిదర్శనమని అన్నారు.

## తప్పుడు సమాచారంతో కేస్ నమోదు చేపించిన వ్యక్తీ పై ఛీటింగ్ కేస్ నమోదు






టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–
తప్పుడు సమాచారంతో కేస్ నమోదు చేపించిన వ్యక్తీ పై ఛీటింగ్ కేస్ నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు టేకులపల్లి సి ఐ తాటిపాముల సురేష్ తెలిపారు. టేకులపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందు స్టేషన్ బస్తికి చె%శీ%దిన ఎం డి ఖాజా సలీముద్దీన్ లారీ ఓనర్, డ్రైవరు అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా లారీ నడుపుతూ జీవిస్తున్నాడు. గత ఏడాది జనవరి నెలలో, చౌల మండలం ఫైనాన్స్ ద్వారా రూ 8 లక్షలు రుణ సహాయంతో, లారీ ఏపి 20 టిబి 9008 ని కొనుగోలు చేసి బొగ్గు ట్రాన్స్పోర్ట్ కొరకు ఉపయోగిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో సరైన లారీ కిరాయిలు లేనందు వల్ల అప్పులు ఎక్కువ అయి, లారీ ఫైనాన్స్ నెలవారి వాయిదాలు కూడా కట్టలేని పరిస్థితి వచ్చింది. మిగిలిన వాయిదాలు కట్టకుండా ఉండాలంటే ఆ లారీని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లుగా అందర్నీ నమ్మించి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయిస్తే ఫైనాన్స్ వారు న వాయిదాల డబ్బులు అడగరని వారు పోలీస్ స్టేషన్లో కేసు అయింది కావున వారు ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులు పొందుతారని, లారీని ఎవరికైనా పాత బండిగా చెప్పి తుక్కు (స్క్రాప్) గా అమ్మి వచ్చిన డబ్బులను అవసరాలకు వాడు కోవచ్చు అనుకొని, అట్టి లారీని విజయవాడ ఆటోనగర్ కు చెందిన ఎస్ కె రహేమాన్ కు అమ్మినాడు. లారీని ఎవరో గుర్తు తెలి యని దొంగలు దొంగిలించినట్లుగా ఫైనాన్స్ వారిని, పోలీసు వారిని నమ్మించి బోడు పోలీస్ స్టేషన్ నందు తప్పుడు ఫిర్యాదు చేసిన0దుకు, అట్టి వ్యక్తీ పై ఛీటింగ్ తప్పుడు కేస్ నమోదు చేపించిన0దుకు గాను అతని పై కేస్ నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బోడు ఎస్ ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రజా పరిషత్ సిబ్బందికి ఘన సన్మానం





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –
ఇల్లందు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి బదిలీ పై వెళ్తున్న 18 మంది కార్యాలయ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ధన్సింగ్,ఎంపీ ఓ చిరంజీవి ఘనంగా సన్మానించారు. ఇల్లందు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సందర్భంగా సన్మాన సభ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందు మండలం కు నూతనంగా బదిలీ పై వస్తున్న వారిని సిబ్బందికి పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ.ఈ రాజు, ఏపీవో శంకర్, ఏపీఎం ఐకేపీ దుర్గారావు, కార్యాలయ సూపరింటెండెంట్ ప్రవీణ్, 29 పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–
సీజనల్ వ్యాధులు అరికట్టే దిశగా ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామాలలో పారిశుధ్యం లోపించి, దోమలు వృద్ధి చెంది ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు.మండల పంచాయతీ అధికారి చొరవ తీసుకొని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టేలా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు




ఇవ్వాలని కోరారు. గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కోరారు. మండల కేంద్రంలోని సీమాంక్ సెంటర్ ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మారుస్తామని చెప్పిన అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడా సిబ్బందిని నియమించాలన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందే దిశగా చర్యలు చేపట్టాలని లేనియెడల ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కారం నరేష్, సాంబశివరావు, రాజు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలు సరే...... పారిశుధ్యం మాటేమిటి?

-మురికి కూపాలుగా గ్రామాలు
-బ్లీచింగ్ బస్తాలు దాచుకుంటే ఏమొస్తుంది?
-నిరుపయోగంగా ఫాగింగ్ మిషన్లు
-కార్యదర్శుల తీరుపై మండిపడుతున్న ప్రజలు







చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నారు. చర్ల మండల పరిధిలోని కొయ్యూరు, సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దివ్య నయన ల నేతృత్వంలో మండలంలోని మారుమూల గ్రామాలతో పాటు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో సైతం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి మంగళవారం శుక్రవారం వైద్య సిబ్బంది ప్రతి ఇంటి వద్దకు వెళ్లి డ్రైడే ప్రాముఖ్యతను తెలుపుతూ గృహాల ఆవరణలలో నీటి నిల్వలను పారబోయిస్తున్నారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వాగులు వంకలను దాటి గిరిజన గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు.

**-మీరెంత కష్టపడితే మాకేంటి.....మా పనితీరు ఇంతే**

వైద్య సిబ్బంది ఎంత కష్టపడినా గ్రామాలు మురికి కూపాల్లాగా ఉంటే వ్యాధులు రాక మరేం వస్తాయని మండల ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. గ్రామాలలో పారిశుధ్యం సరిగా లేకపోతే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ఎంత ప్రయత్నించినా అది వృధా ప్రయాసగా మిగులుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. సర్పంచ్ ల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన మొదలైన నాటినుండి గ్రామపంచాయతీలలో కార్యదర్శులు తమ ఇష్టారాజ్యంగా మా పనితీరు ఇంతే అనే రీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాకాలంలో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని తెలిసి కూడా ఇప్పటివరకు గ్రామాలలో ఫాగింగ్ చేపట్టకపోవడం, బ్లీచింగ్ చల్లించకపోవడమే ఇందుకు నిదర్శనమని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఫాగింగ్ మిషన్లు, బ్లీచింగ్ బస్తాలు పంచాయతీ కార్యాలయాలలో నిరుపయోగంగా పడున్నాయి. మండలంలో 26 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఏ గ్రామం చూసిన బురదగుంటలే దర్శనమిస్తున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు ముందుకు పోక నిల్వ ఉండి బురద గుంటలు దోమల ఫ్యాక్టరీలుగా మారుతున్నాయి. ఎప్పటికప్పుడు డ్రైనేజీలలో పూడికలు తీయించి, రహదారుల పక్కన కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించి, వీధులలో బ్లీచింగ్ చల్లించవలసిన గ్రామపంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్లుగా చోద్యం చూస్తుండడంతో గ్రామాలలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది దోమ కాటుకు గురై ప్రజలు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని మండలవాసులు కోరుతున్నారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

-ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)-
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ భాద్యతగా వ్యవహరించాలని ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి,నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,ఆ ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. నిషేధిత గంజాయి రవాణా, విక్రయం,వినియోగాలకు సంబంధించి సమాచా రం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజ ేసారు.జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.

# ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )-
రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం ఎదుట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ1894 నుండి 1922 వరకు కొల్హాపూర్ సంస్థానానికి రాజుగా ఉన్న ఛత్రపతి సాహు జీ మహారాజ్ 1902లో తమ సంస్థానంలో అట్టడుగు కులాల వారికి 50 శాతం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు.భారతదేశంలోనే మొట్టమొదటి సారి అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగాలు చేసే అవకాశం కల్పించారని,తాను సింహాసనం అధిష్టించే నాటికే అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహూ మహారాజ్ వెనుకబడిన కులాలు అంటే ఈ దేశంలో విద్యకు, అధికారానికి, ఆస్తికి, ముఖ్యంగా సామాజిక గౌరవానికి దూరంగా ఉన్న బహుజన కులాల ప్రజల జీవితాలు మారాలని రిజర్వేషన్లు అందించారని, వాటిని కొనసాగింపుగా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచడం వల్ల నేటికీ మన సమాజంలో అణగారిన వర్గాల ప్రజలు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని కాబట్టి నేడు దేశంలోని బహుజనులంతా ఆయన జయంతిని రిజర్వేషన్ దినోత్సవంగా ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, మాలోత్ వీరు నాయక్, గుడివాడ రాజేందర్, హరికృష్ణ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో పథకాలు వచ్చేలా తోడ్పాటు అందించాలి

-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారంతో విద్యా బోధనతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా తర్ఫీదు ఇచ్చి జాతీయస్థాయిలో పథకాలు వచ్చేలా తోడ్పాటు అందించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం రాత్రి గుండాల మండలం కాచనపల్లి స్పోర్ట్స్ స్కూల్, ఆళ్లపల్లి మండలాల్లోని అనంతోగు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కాచన పల్లి క్రీడా పాఠశాలలో క్రీడాంశాలలో సాధన చేస్తున్న విద్యార్థులను, కోచులు విద్యార్థినీ విద్యార్థుల ప్రతి ఒక్క ఆట ఎలా తర్ఫీదు ఇస్తున్నది క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థులకు వారికి ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా తరిఫీదు ఇచ్చి రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని ఆయన అన్నారు. క్రీడలకు సంబంధించిన పరికరాలు తప్పనిసరిగా అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాలల్లోని తరగతి గదులు, కిచెన్ షెడ్డు, డార్మెటరీ, డైనింగ్ హాలు పరిసరాలు పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు సరిగా భోజనం పెట్టడం లేదని ఆయన గమనించి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి మెనూ ప్రకారము భోజనం లేదని హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,అనంతోగు హెచ్ఎం భావ్ సింగ్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్కు ఆదేశించారు. కమిషనర్ సూచనల మేరకు తప్పనిసరిగా రాత్రిపూట ముగ్గురు టీచర్లు ఉండి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ చేయించాలని, ఉపాధ్యాయులు అందరూ స్థానికత పాటించాలని అన్నారు. విద్యార్థినిల యొక్క సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని, ఏఎన్ఎం 24 గంటలు విధులు నిర్వహించాలని, ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరైనా విద్యార్థిని, విద్యార్థులు అస్వస్థతగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు తాజా కూరగాయలతో మెనూ ప్రకారం భోజనం అందించాలని, కరెంటు సమస్య, మంచినీటి సమస్య అనేది ఉండకూడదని, రాత్రిపూట పిల్లలు ఎవరు బయటకు రాకుండా చూడాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల అలసత్వం వహించే హెచ్ఎం, ఉపాధ్యాయులకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల సిబ్బంది క్రీడా శిక్షకులు ఆర్చరీ కోచ్ గొంది మారప్ప, అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు, వాలీబాల్ కోచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు బడ్జెట్ లో సాధికారిక నిధులు కేటాయింపులు ఏవి



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇస్తానన్న సాధికారత నిధి కేటాయింపులు ఏమయ్యాయని మిరియాల మోహన్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత సమావేశంలో మిరియాల మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రిలీజ్ చేసిన బడ్జెట్లో నిరుద్యోగ యువత గురించి మాట్లాడలేదన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి ఇస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం దాని ఊసే మరిచిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ అర్హత కలిగి లక్షలాదిమంది నిరుద్యోగులకు కన్సన్ లేకుండా ఐదు లక్షల రూపాయలు బ్యాంకులో రుణం ఇవ్వాలన్నారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి, సివిల్స్ గ్రూప్స్ తదితర ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వాలన్నారు. బడ్జెట్ అంకెల గారడీ తో కాకుండా ఆచరణ చిత్తశుద్ధిగా ఉండాలన్నారు. యువతకు నిధులు కేటాయించకపోతే రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువత నుంచి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, రాయి రాజా, రాజశేఖర్, సుధీర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలి

**– ఎస్ఐ రాజ్ కుమార్ ను కలిసిన గిరిజన సంఘం నేతలు**




పినపాక సూర్య (మేజర్న్యూస్) –

ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనులకు అందరికీ న్యాయం జరిగేలా చూడాలని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోగ్గల రామకృష్ణ దొర ఎస్ఐ రాజ్ కుమార్‌ను కోరారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన చట్టాలను కాపాడాలని కోరారు. గిరిజన గ్రామాల్లో ఉన్న సమస్యలను వివరించారు. పోలీస్ శాఖ వారికి అన్ని విధాల సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీను, ప్రధాన కార్యదర్శి కురసం సారయ్య, సంఘం సలహాదారు దనసరి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**–తహసీల్దార్, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–

గ్రామ పంచాయతీలలో ప్రతీ రికార్డును సక్రమంగా నిర్వహించాలని పినపాక తాసిల్దార్, జానంపేట స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ సెక్రటరీలకు సూచించారు. శుక్రవారం ఆయన పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. రికార్డుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఖాజా హుస్సేన్, నాగిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపింది

**– రైతులకు ఏకకాలంలో రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**– కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పేదింటికి గొప్ప వరం, – అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ ప్రజలకు మొండిచేయి చూపెట్టిందని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ విమర్శించారు. శుక్రవారం శాసనసభ్యులు జారే ఆదినారాయణ చంద్రుగొండ మండలం పర్యటించారు. ముందుగా ఇటీవల మంజూరైన రూ 15,01740 ల 15 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను, రూ 78,000 విలువచేసే రెండు సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులను, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో, కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి పంపిణీ చేశారు. తిప్పనపల్లి గ్రామంలో రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, పథకాలు పేదింటికి గొప్పవరం అన్నారు. పేదలకు కష్టనష్టాలు పడి ఆడపిల్లల పెళ్లిళ్లు చేస్తున్నారని. అలాగే ఎంతోమంది నిరుపేదలు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వారిని వారిని ప్రభుత్వం తరపునుంచి ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పథకాలు ప్రభుత్వాలు పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో చెప్పిన వాగ్దానం ప్రకారం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయలు లో రుణాలు, ఆగస్టు చివరి కల్లా రెండు లక్షల లో బృనాలన్నీ మాఫీ చేయటం జరుగుతుందన్నారు. కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లిమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు మొండి చేయి చూపిందన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉన్నా కూడా కనీసం రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో వారు పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినా ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, జడ్పీ కో ఆప్షన్ రసూలు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, ఎంపీవో ఖాన్, ఆర్ఐ ఎస్కే అక్బర్ బాబా, కాంగ్రెస్ జిల్లా నాయకులు బోజ్యా నాయక్, అన్వర్, బొర్రా సురేష్, ఫజల్ బక్షి, సంకా శంకర్, కోటేశ్వరరావు, ఇమ్రాన్, వసీం, ఎస్డి సైదా, ఇంజం , కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయల గ్రామాన్ని సందర్శించిన ఎస్సై, వైద్యాధికారిణి

**– కొత్త చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

**– ఇంటి పరిసరాల పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులు దరిచేరవు**





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–

మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామాన్ని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా సందర్శించారు. పోలీస్ శాఖ, వైద్యశాఖ, సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో వైద్య శిబిరం, కొత్త చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ కనకం తనూజా గ్రామస్తులకు సూచనలు చేశారు. అలాగే కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న గ్రామస్తులకు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో చిన్నారులందరిని పాఠశాలలో చేర్పించి వారికి మంచి చదువు నందించాలన్నారు. గ్రామంలో కొత్తవారు ఎవరైనా సంచరించినట్లు అనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. చట్టాలు కఠిన తరం చేయడం ద్వారా శిక్షలు తొందరగా అమలు అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే పోడు పేరుతో అడవులు నరికినా కూడా శిక్షలు కట్టిన తరంగా ఉన్నాయని కావున పోడు పేరుతో అడవుల నరికివేతకు ఎవరు వెళ్ళవద్దన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న చిన్నపిల్లలకు, స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కోటేశ్వరరావు (కోటి) సూపర్వైజర్స్ ఇమామ్, పద్మ, ఏఎన్ఎం వి సుజాత, హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్, ఆశాలు రాజేశ్వరి, అరుణ, వాలంటరీ వెంకట్రావు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్ధమయ్యేలా బోధించాలి

**– జెడ్. పీ. టీ.సీ కొమరం కాంతారావు**



కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్) –

పాఠశాలపై నమ్మకంతో కార్పొరేట్ పాఠశాలలో చదివించలేక ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని కరకగూడెం మండల జెట్పిటీసీ కొమరం కాంతారావు తెలిపారు. శుక్రవారం చిరుమళ్ళ ఆశ్రమ పాఠశాలను జెట్పిటీసీ కొమరం కాంతారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న పరిసరాలను పరిశుభ్రతన పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వండిన వంటకాలను పరిశీలించిన ఆయన విద్యార్థులకు రుచికరమైన వంటలు అందించాని సూచించారు. అనంతరం విద్యార్థుల తరగతి గధులను పరిశీలించిన ఆయన ఉపాధ్యాయుల వివరాలను హెచ్ ఎం జగన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్య, క్రీడా రంగాల్లో ముందుండాలని కన్న తల్లి తండ్రులకు, ఉన్న ఊరుకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతను తీసుక రావాలని తెలిపారు. కష్టపడి ఇష్టంగా చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం జగన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కే ఓ సి లో వెలువడే విషవాయువులతో మృతి చెందిన మూగజీవాలు

**-క్షణాలలో మృతి చెందిన ఏడు మూగజీవాలు, -నష్టపరిహారంగా రూ 1లక్షఅంగీకరించిన అధికారులు**

**-నలుగురికి పని కల్పిస్తామని హామీ ఇచ్చిన అధికారులు**

**-మనుషుల ప్రాణాలు పోయిన ఇంతేనా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు**

**-మాకు ఎటువంటి సంబంధం లేదు అంటున్న సింగరేణి అధికారులు**

**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
కే ఓసీ లో వెలువడే విషవాయువులతో క్షణాల్లోనే ఏడు మూగజీవాలు మృతి చెందాయని పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ప్రాణాలు ఎప్పుడు గాల్లో కలిసి పోతాయో అర్థం కావడం లేదని చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు.టేకులపల్లి మండలంలోని కిష్టారం గ్రామస్తుల ఏడు మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో మూడు ఆవులు నాలుగు మేకలు కే ఓ సి ని ఆనుకొని మేత మెయ్యడానికి వచ్చిన మూగజీవాలు అక్కడికక్కడే క్షణాలలో వణుకుతూ మృతి చెందాయి. కే ఓసీలో వెలువడిన విషవాయువులతో మూగజీవాలు మృతి చెందాయని బాధితులు ఆరోపిస్తున్నారు. కే ఓసీలో మూడు గంటల నుండి నాలుగు గంటల సమయంలో బాంబులు పేల్చినప్పుడు వెలువడిన విషవాయువులతో మరియు ఫైర్ కోల్ విషవాయువులతో మృతి చెందాయి అని బాధితులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన మూగజీవాలను తీసుకొచ్చి గ్రామస్తులు ఆందోళన చేయడంతో అధికారులు దిగి వచ్చి నష్టపరిహారం కింద రూ 1లక్ష పరిహారం చెల్లిస్తామని నలుగురికి పని కల్పిస్తామని సింగరేణి అధికారులు హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. ఇదేవిధంగా మనుషుల ప్రాణాలు పోయి ఉంటే ఎలా అని గ్రామస్తులు సింగరేణి అధికారులను ప్రశ్నించారు.





**-అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు**

జబ్బ నరసయ్య మాట్లాడుతూ కే ఓసి నుండి వెలువడే విష వాయువులతో మా ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పటివరకు సింగరేణి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలు లేవని కనీసం పట్టించుకున్న పాపాన లేదని ఈరోజు మూగ జీవాలు మృతి చెందాయని రేపు మా ప్రాణాలు కూడా అలాగే గాల్లో కలిసిపోతాయని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఏ ఒక్క ప్రాణాలు పోకుండా చూడవలసిన బాధ్యత సింగరేణి అధికారులపై ఉందని అన్నారు.

**-మాకు ఎటువంటి సంబంధం లేదు**

సింగరేణి ఏరియా పర్సనల్ అధికారి ని వివరణ కోరగా చనిపోయిన ఏడు మూగ జీవాలు మా పరిధిలో లేవని వాటి మృతికి మాకు ఎటువంటి సంబంధం లేదని వాటి మృతికి కారణాలు అన్వేషిస్తున్నామని తెలియపరిచారు.

# ఎమ్మెల్యే సార్ మాగోడు పట్టించుకోరా..

**- మా ప్రాణాలకు ముప్పు ఉంది అన్న కూడా మీకు పట్టదా..**

**- చంద్రుగొండ డబల్ బెడ్ రూమ్ నిర్వాసితుల ఆవేదన**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**
అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం చంద్రుగొండ మండలంలో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు పలు సమస్యలను నేరుగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తిప్పనపల్లి గ్రామంలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు మరమ్మతులకు నోచుకోవడంతో గ్రామస్తులకు డ్రింకింగ్ వాటర్ అందటం లేదన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే బొడ్రాయి వద్ద డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది అవి కుట్టడం ద్వారా అనారోగ్యాల పాలవుతున్నామని స్థానిక నాయకులకు, అధికారులకు, ఎన్నిసార్లు చెప్పిన కూడా ఎవరు పట్టించుకోవడం లేదని తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. చంద్రుగొండ డబల్ బెడ్ రూమ్ నిర్వాసితులు ఎమ్మెల్యే వస్తున్న విజయం తెలుసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్దామని అందరూ పనులకు వెళ్లకుండా ఇళ్ల వద్దే ఉన్నామని కానీ ఎమ్మెల్యే రాకుండా వెళ్లిపోవడంతో వాళ్ళు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎమ్మెల్యేకు తమ బాధలు పట్టవా తమ ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు కావాలని తమ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండా ఎమ్మెల్యేని





జాతీయ రహదారిపై కాకుండా దొడ్డి దారిన పంపించారని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తమ గోడును పట్టించుకుని తమ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల పరిధిలోని జానంపేట జిల్లా పరిషత్ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామ అభివృద్ధి కమిటీ, పీజీ హెడ్మాస్టర్ కారం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. గత కొన్ని సంవత్స రాలుగా తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు తమ వంత



బాధ్యతగా వారికి సన్మానం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పీడీ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని, ఎక్కడ పని చేసిన వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవ రావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రాణా ప్రతాప్

**-సరైన పత్రాలు,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను స్టేషన్ కు తరలింపు**





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**
మండల కేంద్రంలో శుక్రవారం జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఎస్సై రాణా ప్రతాప్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు.స్పెషల్ డ్రైవ్ లో ప్రధాన రహదారికి ఇరువైపులా వాహన తనిఖీలు నిర్వహించి,వాహనానికి సంబంధించిన పత్రాలు ఆర్సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, నో పొల్యూషన్స్, నంబర్ ప్లేట్స్ లేని సుమారు 30 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించ్చామన్నారు.వాహన దారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి తీసుకువెళ్లాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించామన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో తరచు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, వాహనానికి సంబంధించిన పత్రాలను ప్రతి ఒక్కరు విధిగా వాహనాల వెంట ఉండే విధంగా చూసుకోవాలన్నారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనం ముందు,వెనక నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సరైన పత్రాలు నెంబర్ ప్లేట్ లేనియెడల వాహనం సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కోటేశ్వరరావు,హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి మార్గానికి దిక్సూచి ఇస్లాం.. షేక్ అబ్దుల్లా




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**
మంచి మార్గానికి దిక్సూచి ఇస్లాం మార్గమని ఇస్లాం మత బోధకుడు షేక్ అబ్దుల్లా అన్నారు. శుక్రవారం స్థానిక జామ మసీద్ లో ఇస్తెమ కార్యక్రమం మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ అయిదు పూటలు నమాజ్ ను అల్లాహ్ ముస్లిం ల పై విధి గా ఏర్పాటు చేసాడని అన్నారు. సమాజానికి కీడుచేయని నడవడిక కలిగి ఉండాలన్నారు. ఈ క్రమంలోనే దేముడు పట్ల భయ భక్తులతో ఉండి అల్లహ్ చూపిన మార్గాన్ని తప్పక పాటించాలని అన్నారు. అల్లహ్ దివ్య ఖురాన్ గ్రంధాన్ని తప్పక ఫటించి ప్రతి ఒక్క ముస్లిం స్వర్గానికి చేరువవ్వాలని కోరారు. ప్రార్ధన మాత్రమే సన్మార్గం చూపుతుందన్నారు. ఈ ఇస్తెమ కార్యక్రమం లో మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ దస్తగీర్, సెక్రటరీ షేక్ గౌస్, కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ షబ్బీర్ అహ్మద్, షేక్ గోరే, షేక్ మస్తాన్, షేక్ సర్దార్ అహ్మద్, మొహమ్మద్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.